కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 22, మార్చి 2026 16 పేజీలు





2లో

# మైనారిటీలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



# భార్య మృతిని తట్టుకోలేక.. ఎస్సై ఆత్మహత్య..

పోలీస్‌శాఖలో విషాదం.. అనాథలుగా మారిన ఇద్దరు చిన్నారులు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: విధివంచిత ఆ కుటుంబంలో ఐదు రోజుల వ్యవధిలోనే భార్య, భర్తలు ఆత్మహత్య పాల్పడడం.. వారి కడుపున పుట్టిన ఇద్దరు చిన్నారులను, ఇరు కుటుంబాల తల్లిదండ్రులను, తోబుట్టువులను విషాదంలోకి నెట్టేసి వృత్తి పరంగా పనిచేస్తున్న జిల్లా పోలీస్ శాఖలో పెను విషాదం నింపిన దూరదృష్టకర సంఘటన కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది.

పూర్తి వివరాలు 2లో



2లో

# నాణ్యతను మెరుగుపరుస్తూ ప్రజలకు వేగవంతమైన న్యాయం

## మల్టీ జోన్ 1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి


సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : నాణ్యతను మెరుగుపరుస్తూ ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించేలా పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని మల్టీ జోన్ 1 ఐజీపీ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మల్టీ జోన్ 1 ఐజీపీ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి కి జిల్లా పోలీస్ అధికారులు పూల మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

# అంజన్న ఆశీర్వాద యాత్ర సక్సెస్



## కొండగట్టు అంజన్న సేవలో కేంద్రమంత్రి బండి సంజయ్

మల్యాల ప్రభాతవార్త : కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్ నగర కార్పొరేషన్ మేయర్, పలువురు కార్పొరేటర్లతో కలిసి శనివారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా కొండగట్టు ఆలయ అర్చకులు, అధికారులు కేంద్రమంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలకగా, బండి సంజయ్ అంజన్న ఆలయం చుట్టూ ప్రదక్షిణ లు చేశారు, ఇదిలా ఉండగా, కేంద్ర మంత్రి సంజయ్ ఇటీవల చేపట్టిన కొండగట్టుకు అంజన్న ఆశీర్వాద యాత్ర సక్సెస్ చేసుకోగా, అంజన్న ఆలయానికి వచ్చేసరికి రాత్రి సమయం మించిపోయి ఆలయం మూసి ఉండడంతో అంజన్న ఆలయ రాజ గోపురం వద్దనే టెంకాయ కొట్టి స్వామివారిని తలుచుకొని వెళ్లిపోయిన కేంద్రమంత్రి త్వరలోనే స్వామివారిని దర్శించు కుంటామని అప్పుడు పేర్కొన్నారు,



# జీవన్ రెడ్డికి బుజ్జగింపులు

16లో

- మంత్రులు శ్రీధర్ బాబు, లక్ష్మణ్, ఎమ్మెల్యే మేడిపల్లి రాక
- గంటసేపు ఇంట్లో చర్చలు పార్టీలో తగిన ప్రాధాన్యత లేదు
- సంవత్సరం నుండి కాంగ్రెస్ అధిష్టానానికి పలు విషయాలు తెలిపిన
- కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు ఎలాంటి గౌరవం లేదు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై తీవ్ర అసంతృప్తితో ఉండి రాజీనామా చేయడానికి సిద్ధము అవుతుండగా శనివారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిలు మాజీ మంత్రి జీవన్ రెడ్డి నివాసానికి బుజ్జగించారు. కాగా గత 42 సంవత్సరాలుగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా మంత్రిగా ఎమ్మెల్సీ గా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధితో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశాడు.

# భార్య మృతిని తట్టుకోలేక.. ఎస్సై చంద్రశేఖర్ అత్తగారింట్లో ఆత్మహత్య..

### పోలీస్‌శాఖలో విషాదం.. అనాథలుగా మారిన ఇద్దరు చిన్నారులు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** విధివంచిత ఆ కుటుంబంలో ఐదు రోజుల వ్యవధిలోనే భార్య, భర్తలు ఆత్మహత్య పాల్పడడం.. వారి కడుపున పుట్టిన ఇద్దరు చిన్నారులను, ఇరు కుటుంబాల తల్లిదండ్రులను, తోబొట్టువులను విషాదంలోకి నెట్టేసి వృత్తి పరంగా పనిచేస్తున్న జిల్లా పోలీస్ శాఖలో పెను విషాదం నింపిన దూరదృష్టకర సంఘటన కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఈ నెల 17వ తేదిన కరీంనగర్ పట్టణంలోని టూటౌన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న దేసి చంద్రశేఖర్ భార్య దేసి దివ్య (32) మానసిక పరిస్థితులు సరిగ్గాలేక ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ సంఘటన ఆ రెండు కుటుంబాలలో విషాదం నెలకొనడంతో సీతంపేట గ్రామంలో మూడోవ రోజు గురువారం పక్షికి (పిట్టకు) పెట్టడానికి హాజరైన ఎస్సై చంద్రశేఖర్, ఆయన కుటుంబ సభ్యులు గత రెండు రోజులుగా సీతంపేట గ్రామంలోనే ఉండిపోయారు. శనివారం దశదినకర్మలలో భాగంగా ఐదోవ రోజు కావడంతో శాస్త్రపరంగా పిట్టకు పెట్టి ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు ఎస్సై చంద్రశేఖర్, ఆయన సొంత తమ్ముడు కార్తిక్ రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ ఇతర కుటుంబ సభ్యులు ఆరుబయట కూర్చొని మాట్లాడుతున్న తరుణంలో ఎస్సై చంద్రశేఖర్ ఇంట్లోకి వెళ్లి బట్టలు మార్చుకుంటానని చెప్పి లోపటికి వెళ్లి గడియవేసుకుని, చున్నితో లోపల ఉరివేసుకున్నాడు. అన్నయ్యలోనికి వెళ్లి 15నిమిషాలు గడిచిన బయటకు రాకపోవడంతో తమ్ముడు కార్తిక్ గది వద్దకు వెళ్లి నెట్టగా లోపల గడివేసి ఉండడం, పిలిచిన బదులు

రాకపోవడంతో అక్కడే ఉన్న ఇనుపరాడ్‌తో కిటికి అద్దాలు పగులగొట్టి చూడగా అన్న ఎస్సై చంద్రశేఖర్ ఉరివేసుకుని కనిపించడంతో ఒక్కసారిగా పెడబొబ్బలు పెడుతూ, కుటుంబీకులు ఇంటి తలుపులు పగులగొట్టి ఎస్సై చంద్రశేఖర్‌ను బయటకు తీసి హుటాహుటిన కారులో జమ్మికుంటలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకురావడంతో డాక్టర్లు చంద్రశేఖర్ బాడీని పరిశీలించి డాక్టర్లు, అప్పటికే మృతి చెందినట్లు వెల్లడిండంతో ఒక్కసారిగా

ఆ కుటుంబం పెడబొబ్బలతో ఆసుపత్రిలో దు:ఖ సాగరంలో మునిగిపోయారు. సంఘటన స్థలానికి హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీస్ అధికారి వాసంశెట్టి మాధవి, జమ్మికుంట పట్టణ సిఊ రామకృష్ణ గౌడ్, రూరల్ సిఐ లక్ష్మినారయణలతో పాటు పోలీస్ సిబ్బంది చేరుకున్నారు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారులతో స్థానిక పోలీస్ అధికారులు సమాచారం అందించి, కుటుంబ సభ్యులలో మృతుడు చంద్రశేఖర్ తమ్ముడు కార్తిక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం మార్చరికి తరలించారు. ఈ సంఘటన తెలుసుకున్న జిల్లా పోలీస్ అధికారులు డిసిపి వెంకటరమణ, సిఐలు సృజన్‌రెడ్డి, రాంచందర్‌రావులతో పాటు పాత జిల్లా పరిధిలోని పలువురు పోలీస్ అధికారులు చివరి చూపు కోసం జమ్మికుంట ఆసుపత్రికి తరలివచ్చారు. భార్య, భర్తల పుట్టింటి వారు, బంధువుల రోదనలతో ఆసుపత్రి ప్రాంగణం మిన్నంటిపోయింది. పోస్టుమార్టం అనంతరం ఎస్సై చంద్రశేఖర్ స్వగ్రామం భూపాలపల్లికి ఆయన పార్థివదేహాన్ని తీసుకెళ్లారు.

### అనాథాలుగా మారిన.. అశ్వథామ, అభిమన్యులు..

జన్మనిచ్చిన తల్లిదండ్రులు కారణాలు ఏవైన క్షణికావేశంలో ఇద్దరు చిన్నారులు తమ పేగు తెంచుకుని పుట్టిన అశ్వథామ, అభిమన్యులు ఉన్నారన్న విషయాన్ని మర్చిపోయిన ఆ తల్లి దివ్య ఆత్మహత్యకు పాల్పడి అందనంత ఆనంతలోకాలకు వెళ్లిపోయింది. ఇక ఆ ఇద్దరి పిల్లల బాధ్యత తనదేనన్న మనోధైర్యంతో ఉండవల్సిన తండ్రి ఆ ఇద్దరిని హక్కున చేర్చుకుని సమాజంలో ఉన్నత స్థాయికి తీర్చిదిద్దవల్సిన బాధ్యతను మరిచిపోయి, భార్య చనిపోయిందన్న మనోవేదనతో ఐదురోజులుగా శోకసంద్రంలో మునిగిపోయిన భర్త చంద్రశేఖర్ ఎస్సై తాను మాత్రం పిల్లలను మర్చిపోయి చనిపోయిన భార్య దివ్యకోసం మూడు రోజుల్లో ఐదోవ రోజున పిట్టకు(పక్షికి) పెట్టి బంధువులందరితో ఇంటికి వచ్చిన భర్త చంద్రశేఖర్ బలవన్మారణానికి పాల్పడడం రెండు కుటుంబాలతో పాటు జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని



దిగ్భ్రాంతికి గురిచేసింది. ఏదిఏమైనప్పటికి భార్య దశదినకర్మ వరకు మనోధైర్యంతో ఉండి, సవ్యంగా కొనసాగించాల్సిన ఇంటి పెద్దదిక్కు క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడడం సీతంపేట, భూపాలపల్లి గ్రామాలలో తీవ్ర విషాదాన్ని నింపింది.

### ఎసిపి మాధవి వివరణ..

కరీంనగర్ టూటౌన్ సబ్ ఇన్స్‌పెక్టర్ దేసి చంద్రశేఖర్ (35) ఆత్మహత్య సంఘటనపై విలేకరులతో ఎసిపి మాధవి మాట్లాడుతూ ఐదు రోజుల క్రితం తన భార్య చనిపోయిందన్న మనోవేదనతో కుంగిపోయిన ఎస్సై చంద్రశేఖర్ శనివారం ఉదయం ఇంట్లోకి వెళ్లి ఉరి వేసుకుని మృతి చెందినట్లు ఆయన సొదరుడు రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ దేషి కార్తిక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎసిపి మాధవి వివరించారు. గత మూడు రోజులుగా తన అన్న మృతుడు చంద్రశేఖర్ వదినలేని జీవితం ఇక నాకు వద్దు.. నేను చనిపోతానంటూ పలుమార్లు తన అన్న అన్నట్లు.. ఆ భయంతోనే ఆయనను వదిలిపెట్టకుండా ఈ మూడు రాత్రులు, పగలు ఆయనతోనే గడిపినట్లు తన సొదరుడు కార్తిక్ ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎసిపి మాధవి తెలిపారు. భార్యలేని జీవితాన్ని ఊహించుకుని ఎస్సై చంద్రశేఖర్ ఈ ఆఘయిత్యానికి పాల్పడడం దూరదృష్టకరమని ఎసిపి మాధవి విచారం వ్యక్తం చేసారు.

### కరీంనగర్ పోలీస్ కమీషనర్.. ముందుచూపు..

కరీంనగర్ టూటౌన్‌లో సబ్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న దేషి చంద్రశేఖర్ భార్య దివ్య ఈ నెల 17న ఆత్మహత్యకు పాల్పడడంతో మానసిక వేదనలో ఉన్న ఎస్సై చంద్రశేఖర్‌ను 19వ తేది రాత్రి తన వద్దకు పిలుచుకుని, భార్య దివ్య చనిపోవడం దూరదృష్టకరం. గుండె నిబ్బరంతో పిల్లల కోసం వారి భవిష్యత్తు కోసం ధైర్యంగా ఉండాలని, సమాజంలో అప్పుడప్పుడు అనేక కుటుంబాల్లో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటాయని, మీరు అధైర్యపడవద్దని కరీంనగర్ పోలీస్ కమీషనర్ మహ్మద్ గౌస్ అలం చంద్రశేఖర్‌కు ధైర్యరసం నూరిపోసి ముందుచూపుగా చంద్రశేఖర్ వద్దనున్న సర్వీస్ రివాల్వర్‌ను తీసుకుని తన వద్ద భద్రపర్చుకున్నట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయ సమాచారం. ఆయినప్పటికి మృత్యువు 17వ తేది నుండి ఎస్సై చంద్రశేఖర్‌ను వెంటాడుతూనే వచ్చింది. 20వ తేది శుక్రవారం సాయంత్రం హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి సీతంపేట గ్రామానికి వెళ్లి ఎస్సై చంద్రశేఖర్, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించడం ఎమ్మెల్యేకు చివరి చూపుగా మిగిలిపోయింది.

### కాఠిన్యం వెనుక కన్నీటిగాథలు.. జిల్లా పోలీసులు.

కరీంనగర్ టూటౌన్‌లో సబ్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న దేషి చంద్రశేఖర్ ఆత్మహత్యపట్ల కరీంనగర్ జిల్లా పోలీస్ యంత్రాంగం ఒక్కసారిగా భావాద్వేగానికి గురైంది. వృత్తి పరంగా పోలీస్‌లమైన.. మొదట ఒక పౌరుడేకదా.. ఆపౌరునికి మానవసంబంధాలు, మానవీయకోణాలు ఎన్నో ఉంటాయి. కాకి వృత్తి వెనుక కఠినత్వమేకాదు.. చట్టాన్ని కాపాడే ఆ కళ్లల్లో ఎన్నో కన్నీటి గాథలు ఉంటాయి. కర్తవ్యనిష్టతో కాలంవిసిరే కర్కషత్వ ప్రశ్నలకు కొన్ని సందర్భాలలో సమాదానాలు చెప్పలేక విధివంచిత సమయంలో గొంతుపలకని మాటల భారంతో కన్నీటి నిశబ్దం అందని లోకాలకు తీసుకెళ్తుంది. చంద్రశేఖర్ భార్య, భర్తల ఆత్మహత్య జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని, వారి కుటుంబ సభ్యులను ఒక్కసారిగా శోకసముద్రంలో ముంచెత్తింది.

# నాణ్యతను మెరుగుపరుస్తూ ప్రజలకు వేగవంతమైన న్యాయం

### మల్టీ జోన్ ।ఐజీపీ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి.

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** నాణ్యతను మెరుగుపరుస్తూ ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించేలా పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని మల్టీ జోన్ ।ఐజీపీ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మల్టీ జోన్ ।ఐజీపీ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి కి జిల్లా పోలీస్ అధికారులు పూల మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సాయుధ బలగాలచే గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్కిల్ వారీగా శాంతి భద్రతల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు భద్రతాభావం



కలిగేలా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ అధికారులు,సిబ్బంది చట్టాలపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలని, నమోదు అయిన కేసులలో దర్యాప్తు నాణ్యతను మెరుగుపరుస్తూ ప్రజలకు వేగవంతమైన న్యాయం అందేలా పోలీస్ యంత్రాంగం మరింత సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు.అన్ని పోలీస్ స్టేషన్లలో 5 ఎస్ లో బాగంగా రికార్డుల నిర్వహణను సక్రమంగా ఉంచాలని,జిల్లాలో ప్రోయాక్టివ్, విజిబుల్, కమ్యూనిటీ పోలిసింగ్ పై దృష్టి సారించాలని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై,గంజాయి వంటి మాదక ద్రవ్యాలపై నిఘాను కఠినతరం చేయాలని ఆదేశించారు. ఇంటి నుండి బయటకు వెళ్లిన ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరే లక్ష్యంతో చేపట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు శ్రీనివాస్,నాగేశ్వరరావు, వెంకటేష్,వెంకటేశ్వర్లు,రవి, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి,సురేష్,పాల్గొన్నారు.

# అంజన్న ఆశీర్వాద యాత్ర సక్సెస్

### కొండగట్టు అంజన్న సేవలో కేంద్రమంత్రి బండి సంజయ్

**మల్యాల/ ప్రభాతవార్త :** కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్ నగర కార్పొరేషన్ మేయర్, పలువురు కార్పొరేటర్లతో కలిసి శనివారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా కొండగట్టు ఆలయ అర్చకులు, అధికారులు కేంద్రమంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలకగా, బండి సంజయ్ అంజన్న ఆలయం చుట్టూ ప్రదక్షిణ లు చేశారు, ఇదిలా ఉండగా, కేంద్ర మంత్రి సంజయ్ ఇటీవల చేపట్టిన కొండగట్టుకు అంజన్న ఆశీర్వాద యాత్ర సక్సెస్ చేసుకోగా, అంజన్న ఆలయానికి వచ్చేసరికి రాత్రి సమయం మించిపోయి ఆలయం మూసి ఉండడంతో అంజన్న ఆలయ రాజ గోపురం వద్దనే టెంకాయ కొట్టి స్వామివారిని తలుచుకొని వెళ్లిపోయిన కేంద్రమంత్రి త్వరలోనే స్వామివారిని దర్శించు కుంటామని అప్పుడు పేర్కొన్నారు, దీంతో మంత్రి సంజయ్ నూతనంగా ఎన్నికైన మేయర్ కార్పొరేటర్లు బిజెపి శ్రేణులతో కలిసి కొండగట్టుకు వచ్చి శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి ఆశీర్వచనాలను అందజేశారు, కార్యక్రమంలో కరీంనగర్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్, బోయని పల్లి ప్రవీణ్ రావు బండ రమణారెడ్డి, బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, నాయకులు బొట్ల ప్రసాద్, మద్దుట్ల సర్పంచ్ సంకుర్తి తిరుపతి, పొన్నగంటి రమేష్, కొల్లూరి గంగాధర్, పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు

### కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల సందడి

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం శనివారం భక్తుల రద్దీతో నిండిపోయింది, వివిధ ప్రాంతాల నుండి శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు, దీంతో ఆలయ



పరిసరాలన్నీ రద్దీగా మారాయి, ఈ సందర్భంగా భక్తులు తమ ఇలవేల్పు ఆంజనేయ స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూ లైన్లలో బారులు తీరారు, ఉగాది అనంతరం వచ్చిన శనివారం కావడంతో శ్రీ స్వామివారిని దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో, ఆలయంలో అధికారులు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు, అంతేకాకుండా పలువురు వీఐపీలు కూడా ఇదే సందర్భంలో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చారు, వీఐపీల తాకిడితో పాటు కేంద్ర సహాయం మంత్రి బండి సంజయ్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, కార్పొరేటర్లు బిజెపి శ్రేణులు తరలిరావడంతో ఆలయంలో సందడిగా మారింది, ఇదిలా ఉండగా భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులతో కొండగట్టు లో వాహనాల పార్కింగ్ సమస్య తలెత్తకుండా ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు క్లియరెన్స్ చేశారు

**అంజన్నను దర్శించుకున్న సిద్దిపేట జడ్జి** కాగా, సిద్దిపేట జిల్లా కోర్టు జడ్జి జయప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఆలయంలో శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు,

# మైనారిటీలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది : మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**ధర్మపురి,ప్రభాతవార్త :** మైనారిటీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమా ర్ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా స్థానిక ముస్లింలు ఈద్గాల వద్ద ప్రార్థనలు నిర్వహించగా మంత్రి వారిని



కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పక్షాన నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.అర్హులైన ముస్లిం యువతకు ఉపాధి కల్పన కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లతో పాటు రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి,వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్ ,వేముల రాజేష్, ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు రవాణాలో రికార్డుల పరంపర

-పది రోజులు ముందుగానే లక్ష్యాల అధిగమనం

- సమిష్టి కృషికి ప్రశంసలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ-1 పరిధిలోని జీడీకే-1 సీహెచ్‌పీ బొగ్గు రవాణాలో రికార్డుల పరంపర కొనసాగుతోంది. అధికారులు, ఉద్యోగుల సమిష్టి కృషితో నూతన ఒరవడిని సృష్టిస్తూ లక్ష్యాలను అధిగమిస్తున్నారు. సీహెచ్‌పీ ప్రారంభం నుంచి 2015-16 ఆర్థిక సంవత్సరంలో నమోదు చేసిన 1322 రేకులు, 51.84 లక్షల టన్నుల రవాణా రికార్డును అధిగమిస్తూ, 2025-26 ఆర్థిక సంవత్సరంలో పది రోజుల ముందుగానే 1323 రేకుల ద్వారా 51.92 లక్షల టన్నులు రవాణా చేయడం విశేషం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరాంతానికి 1375 రేకులు చేరుకొని 122 శాతం వృద్ధిరేటు నమోదు కావడం గమనార్హం. సంస్థ నిర్దేశించిన 30.57 లక్షల టన్నుల బొగ్గు రవాణా లక్ష్యాన్ని నవంబర్ 2025 నాటికే, అంటే నాలుగు నెలలు ముందుగానే సాధించారు. అంతేకాక డిసెంబర్, జనవరి నెలల్లో నెలకు 135 రేకుల చొప్పున రికార్డు స్థాయి రవాణా కొనసాగించారు. సాధారణంగా ఒక రేకు లోడింగ్‌కు మూడు గంటల సమయం పడగా, జీడీకే-1 సీహెచ్‌పీలో రెండు గంటల లోపే పూర్తి చేయడం ప్రత్యేకతగా నిలిచింది. ఉన్నతాధికారుల మార్గదర్శకాలు, రైల్వే శాఖతో సమన్వయం, నిరంతర సమీక్షలు ఈ విజయానికి బలంగా నిలిచాయి. వివిధ గనుల నుంచి బొగ్గు సరఫరా సమన్వయంతో, రేకులు ఆలస్యం లేకుండా నింపి పంపడం వల్ల ఆలస్య రుసుములు పూర్తిగా తగ్గాయి. భద్రత, నాణ్యతను పాటిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి కొనసాగించాలని ఏరియా సాధారణ నిర్వహణాధికారి లలిత్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఏరియా ఇంజినీరు రామమోహన్, సీహెచ్‌పీ బాధ్యుడు ఫైజేశ్వర్‌తో పాటు అన్ని గనుల అధికారులు, ఉద్యోగుల కృషిని అభినందించారు.

## బడ్జెట్‌లో జర్నలిస్టుల సంక్షేమ నిధికి కేటాయింపులు చేయకపోవడం అన్యాయం

ఐజేయూ నేషనల్ కౌన్సిల్ సభ్యులు అంకరి ప్రకాష్

పెద్దపల్లి, ప్రభాతవార్త:





బడ్జెట్‌లో జర్నలిస్టుల సంక్షేమ నిధికి కేటాయింపులు చేయకపోవడం అన్యాయం అని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూజెహెచ్143) ఐజేయూ నేషనల్ కౌన్సిల్ సభ్యులు అంకరి ప్రకాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తగరపు శంకర్ విమర్శించారు. శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జర్నలిస్టుల సంక్షేమ నిధికి ప్రత్యేక కేటాయింపులు చేయకపోవడంపై వారు స్పందించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సర్కార్ మానవతా దృక్పథంతో వెన్నుదన్నుగా నిలుస్తుందని ఆశపడితే నిరాశే ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో అదనంగా జర్నలిస్టుల కోసం 100 కోట్లు సంక్షేమ నిధిని కేటాయిస్తామని చెప్పి ప్రస్తుతం బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు చేయకపోవడం మోసపూరితమన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న పాత్రికేయ రంగం పట్ల వివక్షత చూపడం మానుకోవాలని కోరారు. చాలా కాలంగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంపై కూడా ప్రభుత్వం ఎలాంటి ప్రస్తావన చేయకపోవడం విచారకరమని పేర్కొన్నారు. పాత్రికేయుల సంక్షేమ పట్ల ప్రభుత్వ వైఖరి వ్యతిరేకంగా ఉందని స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి మౌనంగా వ్యవహరించడం వెనక ఆంతర్యం ఏంటి అని ప్రశ్నించారు. జర్నలిస్టుల హక్కులను కాపాడుకోవడం కోసం అల్లం నారాయణ నాయకత్వంలో తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ చూస్తూ ఊరుకోదని, రాష్ట్రవ్యాప్తంగా పోరుబాట చేస్తామని వారు హెచ్చరించారు.

## విధి నిర్వహణలో కెనాల్ వద్ద లస్కర్ ఉద్యోగి మృతి

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామ శివారులో గల మిడ్ మానేరు కెనాల్ వద్ద రాత్రి సమయంలో విధి నిర్వహణ లో భాగంగా మల్లయ్య (58) అనే లస్కర్ ఉద్యోగి మృతి చెందిన ఘటన ముల్కనూర్ గ్రామంలో శనివారం రోజున జరిగింది. పోలీసులు, మృతుడి బంధువులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం చొప్పదండి మండలం చాకుంట గ్రామానికి చెందిన తడిగొప్పుల మల్లయ్య (58) అనే వ్యక్తి చిగురుమామిడి మండలంలో మిడ్ మానేర్ కెనాల్ పై తాళ్ల అనిల్, మృతుడు మల్లయ్య ఇద్దరు కలిసి లస్కర్ డ్యూటీ చేస్తున్న క్రమంలో భాగంగా ఇద్దరు కలిసి రాత్రి అక్కడే పడుకున్నారు. తెల్లవారుజామున అనిల్ లేచి చూసేసరికి మల్లయ్య కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతకగా సమీపంలోని చిన్న ముల్కనూర్ గ్రామస్తుడు గూడ తిరుపతి అనే వ్యవసాయ రైతు పొలం దగ్గర కరెంటు బోదరు వద్ద పడి మృతి చెంది ఉన్నాడని తెలిపారు. మృతుడు మల్లయ్య కుమార్తె స్రవంతి తన తండ్రి గుండెపోటుతో గానీ, అనుమానాస్పద కారణంతో మృతి చెంది ఉండవచ్చనే విధంగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. తగిన ఉద్యోగ రక్షణ లేని కారణం చేత మరణించిన లస్కర్ ఉద్యోగి మల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఇద్దరికి వెలుగును ప్రసాదించిన నేత్రదాత మొండయ్య


ఓదెల, ప్రభాతవార్త: ఓదెల మండల కేంద్రానికి చెందిన గడిగొప్పుల మొండయ్య అనారోగ్యంతో మరణించగా గడిగొప్పుల నరేష్ నేత్రదానంపై అవగాహన కల్పించగా వారు స్పందించడంతో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఎల్విపి టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో కార్నియాలు సేకరించి హైద్రాబాద్ ఐ బ్యాంక్ కు పంపారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య మల్లక్క కుమారులు రాకేష్ గణేష్,లకు గ్రామ సర్పంచ్ కనకిరెడ్డి సతీష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ అభినందనలు తెలిపారు అలాగే మొండయ్య కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్రమౌళి. ఖ్యాతం మల్లేశం మెరుగు సారంగం అల్లం సతీష్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు కొండ్ర వేణు అభినందనలు ధన్యవాదాలు తెల్పడం జరిగింది.



## గొర్ల మందపై కారు దూసుకెళ్లి

## 10 గొర్లు మృతి : ఇద్దరికి గాయాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:





మండలంలోని కాట్నపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గొర్ల మందపై కారు దూసుకెళ్లడంతో 10 గొర్లు మృతి చెందగా, ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. సుల్తానాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న పెరుమాండ్ల శంకరయ్య (64) కారు అజాగ్రత్తగా, అతివేగంగా నడిపి గొర్ల మందపైకి దూసుకెళ్లింది. కారు అదుపుతప్పి పక్కనే ఉన్న పొలాల్లోకి వెళ్లింది. ఈ ప్రమాదంలో గొర్ల కాపరి సుల్తానాబాద్ శాస్త్రినగర్‌కు చెందిన మేకల రాజు (28)తో పాటు కారు డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే కరీంనగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మండల కేంద్రంలో ముస్లిం సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం పలువురు ముస్లిం మైనార్టీ నాయకుల గృహాలకు వెళ్లి స్వయంగా అభినందనలు తెలియజేసి, వారు ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. రంజాన్ పండుగ శాంతి, సోదరభావం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మాజీ జెడ్పీటీసీ ఐల రమేష్, శ్రీగిరి శ్రీనివాస్, కందుకూరి ప్రకాష్ రావు, ఊట్ల వరప్రసాద్, కుమార్ కిషోర్, ముస్త్యాల రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## నేరాలు-దారుణాలు



## వ్యక్తి మృతి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని కూనారం గ్రామంలో శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగింది వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన కౌజుల మదనయ్య అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య పాల్పడ్డాడు అదే గ్రామానికి చెందిన ఓ రైతు కు చెందిన ఎకరం భూమిని కవులు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు పంట సరిగా రాకపోవడంతో మనస్థాపానికి గురై ఆయన చేస్తున్న పొలం దగ్గరికి వెళ్లి శనివారం పురుగుల మందు తాగి అతని భార్య స్వరూప కు ఫోన్ చేయగా బావి దగ్గరికి వెళ్లి చూడగా అపస్మారక స్థితిలో ఉన్నా మృతుడిని పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ మృతి చెందాడు భార్య స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

## డైరీ ఫామ్ నష్టాలతో యువకుడు ఆత్మహత్య

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ రవి కుమారుడు గుగ్గిల పవన్ (27) ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మ హత్యకు పాల్పడి ప్రాణాలు కోల్పోయాడు. ఏడు సంవత్సరాల క్రితం డైరీ ఫామ్ ప్రారంభించిన పవన్ వ్యాపారంలో వరుస నష్టాలు ఎదుర్కొంటూ వచ్చాడు. ఈ నష్టాలకు తోడు పెరిగిన అప్పులు, బ్యాంకు రుణభారం కారణంగా తీవ్ర నిరాశకు గురయ్యాడు. ఈ నేపథ్యంలో మార్చి 13 రాత్రి సమయంలో తన ఇంట్లో పురుగుల మందు సేవించాడు. వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఎనిమిది రోజుల పాటు చికిత్స పొందిన అనంతరం మార్చి 21 ఉదయం సుమారు 3 గంటలకు మృతి చెందినట్లు తండ్రి రవి ఫిర్యాదు మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు.

## బొమ్మేనలో 300 ఈత చెట్ల ధ్వంసం

గౌడన్నల ఉపాధిపై దెబ్బ గౌడన్నల పొట్టకొడితే ఊరుకోం

అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తా డా. చంద్రశేఖర్ గౌడ్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



కథలాపూర్ మండలంలోని బొమ్మేన గ్రామంలో గౌడ కులస్తుల జీవనోపాధిని దెబ్బతీస్తూ ఈత వనాన్ని ధ్వంసం చేయడం అత్యంత బాధాకరమని, బాధితులకు పూర్తి అండగా ఉంటామని జగిత్యాల జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ డా. చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి బొమ్మేన గ్రామంలోని గౌడ కులస్తులకు జీవనోపాధిగా ఉన్న సుమారు 300 ఈత చెట్లను ట్రాన్స్‌ఫార్మర్ సాకుతో కొందరు వ్యక్తులు ధ్వంసం చేశారు. దీనివల్ల తమ ఉపాధిని కోల్పోయామని, తమకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తూ గ్రామ గౌడ కులస్తులు డా. చంద్రశేఖర్ గౌడ్ ని కలిసి మొరపెట్టుకున్నారు. బాధితుల గోడు విన్న చంద్రశేఖర్ గౌడ్ స్పందిస్తూ గౌడ కులస్తులకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ అన్యాయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు తగిన న్యాయం, పరిహారం అందేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. కులవృత్తినే నమ్ముకుని బతికే వారి పొట్ట కొట్టడం సమంజసం కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మేన గ్రామ గౌడ సంఘం ప్రతినిధులు, బాధిత కులస్తులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పథకాల పేరు మార్చి ఇందిరమ్మ బీమా ప్రవేశపెట్టారు

**ప్రజలకు ఆమోదయోగ్యంగా లేని బడ్జెట్**

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల**

కోరుట్ల, ప్రభాతవార్త :



బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన బీమా పథకాలకు పేరు మార్చి ఇందిరమ్మ బీమా పథకం కింద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ మరోసారి మాయ చేసి తెలంగాణ ప్రజలను దగా చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అబద్ధాల పుట్టలా ఉందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను తామే చేసినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, కార్మికులకు ఈ బడ్జెట్ ద్వారా తీరని అన్యాయం జరిగిందని, గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, హామీలు అమలుపై బడ్జెట్లో స్పష్టత కరువైందన్నారు. నిధుల కేటాయింపులో ప్రభుత్వం భారీగా కోత విధించిందని, అన్ని వర్గాల ప్రజలకు ఈ బడ్జెట్ తీరని అన్యాయం చేసిందన్నారు. కేవలం అంకెల గారడీతో తెలంగాణ సమాజాన్ని పక్కదోవ పట్టించేలా ఉందని పేర్కొన్నారు. ఏటా 2 లక్షల ఉద్యోగాలు, రైతులకు ఎకరానికి ఏటా రూ.15 వేలు, మహిళలకు నెలకు రూ.2,500, కల్యాణ లక్ష్మీ ్మ కింద రూ. లక్షతో పాటు తులం బంగారం, ఆటో డ్రైవర్లకు నెలకు రూ.12 వేలు, వృద్ధులకు, వితంతువులకు రూ.4 వేల పింఛన్లు ఇస్తామని వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదన్నారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన బడ్జెట్లో వాటి అమలుకు నిధులు కేటాయించకపోవడం కాంగ్రెస్ అనైతిక పాలనకు నిదర్శనమన్నారు. బడ్జెట్లో అన్ని రంగాలకు కేటాయింపులు చేయలేక చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు. బడ్జెట్లో జర్నలిస్టుల సంక్షేమం గురించి కనీసం ప్రస్తావించకపోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్ర ఆదాయం గణనీయంగా తగ్గిందని, తెలంగాణను కుప్పగా మార్చారని విమర్శించారు. 4 లక్షల ఇళ్లకు రూ. 20 వేల కోట్లు అవసరం కాగా, గత బడ్జెట్ లో కేవలం 5 వేల కోట్లు ఇచ్చి, ఈసారి కూడా అంతే కేటాయించి లబ్ధిదారులకు మొండిచేయి చూపారని పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి బీఆర్ఎస్ వస్తానంటే మనస్ఫూర్తిగా స్వాగతిస్తామని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా బదులిచ్చారు. జీవన్రెడ్డికి బీఆర్ఎస్ సముచిత గౌరవం ఇస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, నాయకులు గడ్డం మధు, పొట్ట సురేందర్, జాల వినోద్కుమార్, టేకుల నరేష్, సజ్జు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త

## కాలువను మూసివేసిన గుర్తుతెలియని వ్యక్తులు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ శివారులోని డి 40 కెనాల్ వెంట వెంకటసాయి కాలనీ తర్వాత డి 40 నుంచి తూమ్ వ్యవసాయ పొలాలకు వెళ్లే కాలువను గుర్తుతెలియని వ్యక్తులు గత రెండు రోజుల క్రితం మూసివేశారు. వ్యవసాయ భూములకు వెళ్లే కాలువను మళ్లించి నిరుపయోగం లేని ఫ్లాట్ల దిక్కు ఈ కాలువను మలిపారు. వారబందీ వారీగా డి 40కెనాల్ కు నీటి విడుదల ఉంటుంది. నీటి విడుదల లో భాగంగా ఆదివారం ఈ కాలువ ద్వారా నీటి విడుదల జరుగుతుండ గా తూమ్ నుంచి వచ్చే కాలు వ



వ్యవసాయానికి, గీత కార్మికులకు చెందిన ఈత మొక్కలకు కాకుండా ఫ్లాట్ల దిక్కు మళ్లించడంతో సంబంధిత రైతులు, గీత కార్మికులు తమకు నీళ్లు ఎలా వస్తాయో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలే వేసవికాలం కావడం ఈ నీటి లభ్యత లేకపోతే పంట పొలాలతో పాటు ఈత మొక్కలు సైతం ఎండిపోయే జీవనోపాధి కోల్పోయే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాల్వ మూసి వేసిన వారిపై ప్రభుత్వ చర్యలు తీసుకుంటూ అట్టి కాలువను పునరుద్ధరించాలని రైతులు, గీతా కార్మికులు కోరుతున్నారు.

## మానవత్వం చాటుకున్న బొంత శివ

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని కట్లకుంట గ్రామానికి చెందిన మారుతి కుటుంబానికి బొంత శివ బాధిత కుటుంబానికి అండగా నిలిచి మానవత్వం చాటుకున్నాడు. మండలంలోని కట్లకుంగ్రామానికి చెందిన నేతె మారుతీ మార్చి 10న విద్యుత్ షాక్ తో మృతి చెందారు. కుటుంబానికి పెద్దదిక్కు చనిపోవడంతో ఆ కుటుంబం కష్టాల్లో కూరుకు పోవడం, ముగ్గురు ఆడపిల్లలు, భార్య అనాధలయ్యారు. పిల్లల చదువులు కుటుంబ భారంతో ఇబ్బంది పడుతున్న కుటుంఅవసరాలను దృష్టిలో ఉంచుకొని యాభై కిలోల బియ్యం, కిరణాసరుకులు అందజేశారు. కష్ట కాలంలో సహాయం చేసి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆరెస్ నాయకులు పన్నాల రాజేశ్వర్ రెడ్డి, అశోక్, బిరుదు రాజు, బుయ్యనందు, రాజు, మోక్షి త్ లు పాల్గొన్నారు.



## ఘనంగా రంజాన్ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



రంజాన్ పండుగను పురస్కరించుకొని వేములవాడ రోడ్డులో గల ఈద్గా వద్ద ఈదుగా మసీద్ ఆధ్వర్యంలో ముస్లింలు సుమారు 5 వేలకు పైగా సామూహిక ప్రార్థనలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు అలాయబులై చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపి రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరితో పవిత్రతను నింపి సత్ప్రవర్తనతో మెలిగే విధంగా దైవచింతనతో పాటు ఎదురు వారి పట్ల దయాగుణం వస్తుందన్నారు. ముస్లింలు అల్లా ఆశీస్సులు అనుగ్రహం పొంది సుఖశాంతులతో జీవించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజవర్గ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈద్గా వద్ద రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులతో పాటు పలువురు ముస్లింలు పాల్గొన్నారు.

## ఈద్గా ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని వేములవాడ రోడ్డు ప్రాంతంలో గల ఈద్గాను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ డీఎస్పీ రాములు శనివారం పరిశీలించారు. రంజాన్ పండుగ సందర్భంగా కోరుట్లలోని ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లు గమనించి, సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ వెంట సిఐ సురేష్ బాబు, ఎస్సై లు చిరంజీవి, శ్రీధర్ రెడ్డి, కిరణ్ తదితరులున్నారు.



## నానో ఎరువుల వినియోగం పై రైతులకు శిక్షణ

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం ముదిమానిక్యం రైతు వేదికలో నానో ఎరువుల వినియోగం, నూనె గింజల పంటల ప్రోత్సాహంపై రైతులకు అవగాహన కల్పించేందుకు శనివారం రోజున శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. తెలంగాణ కృషి విజ్ఞాన కేంద్రం కరీంనగర్ హెడ్ డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ గ్రౌండ్నట్, నువ్వులు, సన్ఫ్లవర్ వంటి నూనె గింజల పంటల సాగును ప్రోత్సహిస్తూ, ఆధునిక సాగు పద్ధతులు, మెరుగైన విత్తనాలు, సమతుల్య ఎరువుల వినియోగం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు. ఇఫ్కో కంపెనీ ప్రతినిధులు నానో ఎరువుల సరైన వినియోగం, మోతాదు, ప్రయోజనాలపై నిపుణులు వివరించారు. నానో యూరియా, నానో డిఏపీ వాడకం ద్వారా ఎరువుల ఖర్చు తగ్గడం, పంట దిగుబడి పెరగడం, పోషక పదార్థాల వినియోగ సామర్థ్యం మెరుగుపడుతుందని తెలిపారు. గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ మాట్లాడుతూ రైతులు పంటల వైవిధ్యీకరణ, నేల ఆరోగ్య పరిరక్షణపై దృష్టి పెట్టాలని సూచించారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు రైతులు అడిగిన సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పున్నం చందర్, వ్యవసాయ విస్తరణ అధికారి ఆకుల ప్రణయ్, ఉప సర్పంచ్ పూదరి పర్శరాములు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని, సూచించిన పద్ధతులను అమలు చేయడానికి ఆసక్తి వ్యక్తం చేశారు.

## ఎస్ ఐ సతీష్ ను కలిసిన బి ఆర్ ఎస్ నాయకులు

చిట్యాల మార్చి 21 ప్రభాతవార్త :

నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై పోచంపల్లి సతీష్ ను బి ఆర్ ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిశారు. అనంతరం ఎస్సై పోచంపల్లి సతీష్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, యూత్ మండల అధ్యక్షుడు తౌటం నవీన్, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్, పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి ద్వారా కృషి

**● రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 21, ప్రభాతవార్త:





రాష్ట్రంలోని మండల అభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.శనివారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ఒక్కొక్క కుట్టు మిషన్ 12 వేల రూపాయల విలువతో 360 మంది మైనారిటీ మహిళలకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. లబ్ధిదారులకు తగు శిక్షణ ఇప్పించి తదనంతరం పని కల్పించడం జరుగుతుందని, ప్రభుత్వం అందించిన కుట్టు మిషన్లను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని, ఇందిరా క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, ఇతర అనేక వ్యాపారాలలో భాగస్వామ్యం కల్పించి అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి వంటి అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో సి సి!!!రహదారులు, మురుగు కాలువల నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టి ప్రజా ప్రయోజనకరమైన కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని అంగరాజుపల్లిలో 6 లక్షల రూపాయల వ్యయంతో సి సి రహదారుల నిర్మాణం, కుమ్మరికుంటలో 1 కోటి 87 లక్షల రూపాయలతో పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా మందమర్రి మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయలు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 40 కోట్ల రూపాయలు, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయలతో అమృత్ పథకం కింద పనులు చేపట్టి, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 60 కిలోమీటర్ల మేర పైప్ లైన్ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నీటి సమస్య పరిష్కారం దిశగా 45 కోట్ల రూపాయల ప్రాజెక్టు మంజూరు చేసి భవిష్యత్తులో 15 సంవత్సరాల వరకు నీటి సమస్య లేకుండా కృషి చేస్తున్నామని, పర్యాటక రంగ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధి చర్యలలో భాగంగా డి ఎం ఎఫ్ టి, సి ఎస్ ఆర్ నిధులను వినియోగించి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల స్వయం ఉపాధికి ప్రోత్సహిస్తూ అవసరమైన తర్ఫీదు అందిస్తుందని తెలిపారు. కుట్టు మిషన్లు పొందిన లబ్ధిదారులకు మున్సిపల్ పరిధిలో తగు శిక్షణ అందించి పని కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అమృత్ పథకం ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్ అందించి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా చెన్నూర్ పట్టణంలోని గర్రె కాలనీ, మార్కెట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంతాలలో 3 నీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఈ ట్యాంకుల ద్వారా ఇంటింటికి సుద్ధమైన త్రాగునీటిని అందించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. మండలంలోని చెరువులు, కుంటలు ఇతర నీటి వనరులను అభివృద్ధి చేసి శుద్ధం చేసిన నీటిని కొరత లేకుండా అందించే దిశగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. చెరువుల సుందరీకరణలో భాగంగా వాకింగ్ ట్రాక్, చెరువుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, చెరువులను శుభ్రం చేయడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంపొందించి నీటి లభ్యత గా కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు.అంతకు ముందు మందమర్రి మండల కేంద్రంలోని విద్యానగర్, సి ఈ ఆర్ క్లబ్ సమీపంలోని ఈద్గాలలో ముస్లిం సోదరులతో కలిసి రాష్ట్ర మంత్రి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని తెలిపారు. మానవత్వం, ప్రేమతో ఉన్నప్పుడే సమాజం సుభిక్షంగా ఉంటుందని, మందమర్రిలో 50 లక్షల రూపాయల వ్యయంతో షాది ఖానా, ఈద్గా కు ప్రహరీ గోడ ఏర్పాటు పనులను త్వరలోనే ప్రారంభిస్తామని, సింగరేణి సంస్థతో మాట్లాడి ఈద్గా వద్ద కమాన ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సీనియర్ ముస్లిం సోదరుల నివాసాలకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ శాంతికి ప్రతీక అని, పవిత్ర పండుగ అందరి జీవితాలలో సంతోషం నింపాలని, సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# నర్మెట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మార్చ్ 22న ఆదివారం రోజున సిద్దిపేట జిల్లాలో పర్యటించనున్నారు.ఈ పర్యటనలో భాగంగా నర్మెట్ట గ్రామంలో సుమారు 300 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించనున్నారు.అదే వేదికపై ప్రస్తుత యాసంగి సీజన్‌కు సంబంధించి!!నరైతు భరోసా నిధులను విడుదల చేయనున్నారు.ఈ పథకం ద్వారా రైతులకు ఎకరానికి 6,000 రూపాయల చొప్పున పెట్టుబడి సహాయం నేరుగా వారి ఖాతాల్లో జమ కానుంది.ఈ భారీ బహిరంగ సభకు జగిత్యాల జిల్లా నుండి రైతులు తరలి వెళ్లేందుకు జిల్లా వ్యవసాయ శాఖ ఉచిత బస్సు సౌకర్యం కల్పించింది.బస్సులు ఆదివారం ఉదయం 8 గంటలకు నిర్ణీత ప్రాంతాల నుండి బయలుదేరనున్నాయి.ప్రయాణించే రైతులకు ఉచిత అల్పాహారం,మధ్యాహ్నం,రాత్రి భోజన వసతి కల్పించనున్నారు.బస్సులు బయలుదేరే కేంద్రాలు ఇన్చార్జిల వివరాలు,జగిత్యాల ఇంచార్జి ఇంచార్జ్ నరేష్ 7995965365,మల్లాపూర్ ముత్యంపేట రైతు వేదిక ఇంచార్జి ఇంచార్జ్ భౌమేశ్వర్ 8977769395,ధర్మపురి వ్యవసాయ కార్యాలయం, ఇంచార్జ్ అజయ్ 9985239339 ఆసక్తి గల రైతులు తమ గ్రామ సర్పంచ్ లేదా వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది.

# జగిత్యాలలో అమానవీయ ఘటన

**బతికుండగానే శ్మశానవాటికలో పడేసిన వైనం**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** కన్నవారే కడతేరుస్తారన్న నమ్మకం సన్నగిల్లుతోంది.అనారోగ్యంతో ఉన్నాడనే కనికరం లేకుండా,ప్రాణంతో ఉండగానే ఓ వ్యక్తిని కుటుంబ సభ్యులు శ్మశానవాటికలో వదిలేసి వెళ్లిన అమానవీయ ఘటన జగిత్యాల జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి.జగిత్యాల జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌కు చెందిన ఎండ్రికాయల శ్రీధర్ ఒక నిరుపేద.భార్య,ఇద్దరు కుమార్తెలున్న ఈయన, జీవనోపాధి కోసం గల్ఫ్ దేశానికి వెళ్లాడు. అయితే,మూడు నెలల క్రితం అనారోగ్యం బారిన పడటంతో స్వగ్రామానికి తిరిగి వచ్చాడు.అప్పటి నుండి భార్య కిరాణా షాపులో పనిచేస్తూ కుటుంబాన్ని,అనారోగ్యంతో ఉన్న భర్తను పోషిస్తోంది.ఈ క్రమంలో గురువారం రాత్రి శ్రీధర్‌ను కుటుంబ సభ్యులు జగిత్యాల పట్టణ శివారులోని శ్మశానవాటికలో వదిలేసి వెళ్లారు. శ్మశానంలో ఒంటరిగా ఉన్న శ్రీధర్‌ను గమనించిన స్థానిక కౌన్సిలర్ భర్త రాము వెంటనే స్పందించారు.108 వాహనంలో అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయించారు.ప్రాణాలతో ఉన్న వ్యక్తిని శ్మశానంలో వదిలేయడంపై పట్టణ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై రెవెన్యూ పోలీస్ అధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని,మానవతా దృక్పథంతో శ్రీధర్‌ను కుటుంబ సభ్యులే సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# మరమ్మత్తుల దృష్ట్యా ఆదివారం జగిత్యాల సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణంతో పాటు పలు గ్రామాల్లో రేపు ఆదివారం,విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ కె. గంగారం ఒక ప్రకటనలో తెలిపారు.33 కె.వి జగిత్యాల్ టౌన్ ఫీడర్ పరిధిలో లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం,అత్యవసర మరమ్మత్తు పనులు చేపట్టడం వల్ల ఆదివారం,ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జగిత్యాల పట్టణంలోని చిలుక వాడ,మోతే చౌరస్తా, జంబిగద్దె,తహసీల్ చౌరస్తా ప్రాంతాలు.అలాగే 33/11 కె.వి ఉప కేంద్రం పరిధిలోని మోతే,వెల్దుర్తి, గొల్లపల్లి గ్రామాలలో గృహ,వాణిజ్య అన్ని రంగాల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, మరమ్మత్తు పనులకు సహకరించాలని డివిజనల్ ఇంజనీర్ కె.గంగారం కోరారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

**ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్**

జూలపల్లి,ప్రభాతవార్త:



రంజాన్ పర్వదిన సందర్భంగా జూలపల్లి, పెద్దాపూర్ గ్రామాలలో ముస్లిం సోదరుల ప్రత్యేక ఆహ్వానం మేరకు పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ హాజరై రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ.. ఈ పవిత్రమైన రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో ప్రత్యేకమైనది.ఈ పండుగ కేవలం ఉపవాసం చేసే నెల మాత్రమే కాదనీ,మన మనసును,ఆలోచనలను శుద్ధి చేసుకునే సమయం కనుక రంజాన్ నెలలో ముస్లింలు ఉదయం సూర్యోదయం నుండి సాయంత్రం సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉంటూ రోజా ద్వారా మానసిక ప్రశాంతత,సహనం,నియంత్రణ,దయ వంటి గొప్ప విలువలతో పేదలకు సహాయం చేయడం ద్వారా సమాజంలో ప్రేమను,సమానత్వాన్ని పెంపొందిస్తుందనీ,రంజాన్ పండుగ క్షమాభిక్ష,కరుణ,శాంతి యొక్క సందేశాన్ని ఇస్తుందనీ,మన తప్పులను సరిదిద్దుకోవడానికి,మంచి మార్గంలో నడవడానికి ఇది ఒక గొప్ప అవకాశమనీ,ఈ పవిత్రమైన రంజాన్ మాసంలో మనందరం శాంతి,ప్రేమ,సహనం పాటిస్తూ మంచి మనుషులుగా మారి గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆశిస్తూ ముస్లిం సోదర,సోదరిమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్, పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్,నాయకులు ఫజలుల్లా,లాల్ మహమ్మద్,ఇమామ్ ఆలీ,షాబోద్దీన్,రఫీక్,ఇలియాస్, అంకూన్,తాజోద్దీన్,అబ్బుమియాఆసిఫ్,నమీర్,రియాజ్,రహీమ్, హకీం,ఇమ్రాన్,ఫయాజ్ తో పాటు పెద్దాపూర్ గ్రామ ఉప సర్పంచ్ జెకె యాదవ్,ఉయ్యాల వెంకటేశ్ గౌడ్,మద్దెల నరేశ్,గడ్డమీది శ్రీనివాస్,నవీన్, అంకూస్,ఇమ్రాన్,ఇస్మాయిల్,గఫర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ మల్లన్నకు ఘన సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లన్నను, 31వ వార్డు కౌన్సిలర్ మంథని నర్సింగ్‌ను శనివారం పెద్దపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కడార్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కమ్మగోని చౌదరి గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు తమ్మడబోయిన రాజ్ కుమార్ యాదవ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిటవేన వినోద్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు అరగొండ రాజ్ కుమార్ నేత, చీకురాయి సర్పంచ్ ఓదెల శ్రీనివాస్, సీనియర్ నాయకులు సిరిసిల్ల శంకర్, పొగాకుల సదయ్య, కనుకుంట్ల సదానందం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం..

దేవస్థాన కమాన్ కి భూమి పూజ చేసిన
డాక్టర్ రేగొండ రాజేష్, జువ్వాడి కృష్ణారావు.





**మల్లాపూర్,ప్రభాతవార్త:** మండలంలోని గుండంపల్లి గ్రా్రామలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. విడిసి ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ ఘనంగా ఏర్పాటు చేయగా..కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సామాజికవేత్త కోరుట్ల విజయ హాస్పిటల్ అధినేత డాక్టర్ రేగొండ రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు లు పాల్గొని దేవస్థానం వద్ద కమాన్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేగొండ రాజేష్ మాట్లాడుతూ.. కమాన్ కు అయ్యే ఖర్చు విజయ హాస్పిటల్ తరఫున నిర్మిస్తాం అని తెలియజేశారు. జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ గుట్ట పైన మిగిలిన సీసీ రోడ్డు పనిని తొందర్లోనే పూర్తి చేస్తామని తెలియజేశారు. మల్లాపూర్ ఎస్ఐ అనిల్ కుమార్ స్వామివారిని దర్శించుకుని భక్తులు అధిక సంఖ్యలో ఉన్నందున భద్రత, వాహనాల పార్కింగ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు, వివిధ గ్రామాల సర్పంచ్లకు, వివిధ పార్టీల నాయకులకు, పాత్రికేయులను ఏఎంసీ చైర్మన్ పుష్పలత నర్సయ్య, సర్పంచ్ పద్మ నరసయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు జక్కుల రాజేందర్, పాల్తపు రాజారెడ్డి, మారు శేఖర్, నేముళ్ల ప్రశాంత్, రెబ్బాస్ నర్సయ్య, అంతడుపుల గంగాధర్, తునికి రంజిత్, మినుముల రమేష్, సౌకాని శ్రీను, వడ్డే రెడ్డి, అండెం నరసయ్య, కొత్తపల్లి నవీన్, గున్నాల గంగరాజం ఉప సర్పంచ్ జగ్గుల గంగాధర్, వార్డ్ సభ్యులు, మాజీ సర్పంచ్ సంతోష్ యాదవ్, లక్ష్మారెడ్డి, దేవయ్య, నరేష్, కొమురయ్య, రాజా తిరుపతి, కిరణ్, అంజయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎలల జలపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పుంద్ర శ్రీను, ఎఎంసి డైరెక్టర్ నూతిపెల్లి రాజం,గొర్రె పెల్లి సర్పంచ్ వెంకటరెడ్డి, కొత్తధామ్రాజుపల్లి సర్పంచ్ లింబాద్రి,రొండ్ల రాజారెడ్డి, కిరణ్,పెంట శ్రీను, మల్లాపూర్ ఉప సర్పంచ్ సోమరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రవీందర్, సోమయ్య,శ్రీను,లక్ష్మణ్, రమేష్, అశోక్, చింటూ, విజయ్,రాకేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదు

**బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్**



**మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదని బీజేపీ మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ బొడ్ల రమేష్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్ర బడ్జెట్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అంకెల గారడీ చేసి ప్రజలను మోసం చేసిందని ఆయన విమర్శించారు. రాష్ట్ర జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా సరైన నిధులు కేటాయించలేదని ఆయన దుయ్యబట్టారు. జనాభా ప్రాతిపదికన బీసీల అభివృద్ధి కోసం కనీసం రూ.50 వేల కోట్లను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళలకు ఇస్తామని ప్రకటించిన నెలకు రూ.2500 ఆర్థిక సహాయం, కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం, వృద్ధులు, వితంతువులకు రూ.4000 పెన్షన్, దివ్యాంగులకు రూ.6000 పెన్షన్ వంటి కీలక హామీలను బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసిందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకెట విజయ్, పార్టీ నాయకులు క్రాంతి కిరణ్ పాల్గొన్నారు.

## మెట్‌పల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:





మెటుపల్లి పట్టణంలో రంజాన్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి .ఈసందర్భంగా హిందూ–ముస్లిం సోదరులు అలయ్ బలయ్ చెప్పుకుంటూ పరస్పర స్నేహభావాన్ని ప్రదర్శించారు.రంజాన్ వేడుకల్లో మతపరమైన ఐక్యత,సామాజిక సౌహార్దం ప్రతిఫలించిందని పలువురు నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి విజయ్ ఆజాద్,మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి లు వేర్వేరుగా హాజరై ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ.. రంజాన్ పండుగ అనేది కేవలం ముస్లింలకే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరికి శాంతి, సౌభ్రాతృత్వం, దయ, క్షమ అనే విలువలను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు.మసీదు ల పరిసరాలు, వీధులు దీపాలతో అలంకరించబడి పండుగ వాతావరణాన్ని మరింత అందంగా మార్చగా..చిన్నారులు, యువకులు,పెద్దలు అందరూ కలసి రంజాన్ ప్రత్యేక వంటకాలను ఆస్వాదించారు.ఈ వేడుకలో హిందూ–ముస్లిం సోదరులు కలిసి పాల్గొనడం,పరస్పర శుభాకాంక్షలు చెప్పుకోవడం మెట్‌పల్లిలో సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది.ఈకార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు,ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ తో అనేక ప్రయోజనాలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** సోలార్ విద్యుత్ తో అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల క్లబ్ లో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ సిస్టంను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ఉత్పత్తి లో భారత దేశంలోనేతెలంగాణ ముందు వరుసలో ఉంది.ఈరోజు ప్రారంభించిన సోలార్ ప్యానెల్ తో 14 లక్షలతో 40 కోలో వాట్ ల విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుంది.సోలార్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన క్లబ్ సభ్యులకు అభినందనలు అందరికీ ఆదర్శ ప్రాయంగా ఉంటారు.ప్రజలు కూడా ప్రకృతి ప్రసాదించిన సూర్యరష్మీ తో వచ్చే విద్యుత్ వినియోగాన్ని ఉపయోగించుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,క్లబ్ సెక్రటరీ ముస్కు రాంగోపాల్ రెడ్డి,గట్టు సతీష్,కౌన్సిలర్ మమత రామకృష్ణారెడ్డి,క్లబ్ సభ్యులు,కౌన్సిలర్ లు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## ఈ నెల 30 న బార్ అసోసియేషన్ ఎన్నికలు

మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:



మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఎన్నికలు ఈ నెల 30 న నిర్వహిస్తున్నట్టు ఎన్నికల అధికారులు జిల్లా వెంకటేశ్వర్లు, ఏలేటి శ్రీనివాస్ రెడ్డి మరియు పుప్పాల భానుమూర్తి లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మార్చి 23, 24 న నామినేషన్ల స్వీకారణ, 25 న స్క్రూటిని, 26 న విత్ డ్రా మరియు ఫైనల్ లిస్ట్, 30, సోమవారం రోజున బార్ అసోసియేషన్ గదిలో ఎన్నికలు నిర్వహించి, అదే రోజు ఫలితాలు ప్రకటిస్తాం అని తెలిపారు. బార్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తాం అని, ఈ ఎన్నికల్లో మొత్తం 159 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కొమిరెడ్డి

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వెంకటరావుపేట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ 11వ వార్డు కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపి వారి ఆదిత్యాన్ని స్వీకరించిరు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏశాల శేఖర్ రెడ్డి, బండలింగాపూర్ మాజీ ఉపసర్పంచ్ గంగోనీ బాలయ్య, మేడిపల్లి యాదవ సంఘం ప్రతినిధి గుండెల రాజన్న, ఆరపేట్ మున్నూరు కాపు సంఘ ప్రతినిధి బాజిరెడ్డి గంగారం ,కాంగ్రెస్ నేత పొట్ట ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్యాన్ని సద్వినియోగం చేసుకోండి

మల్లాపూర్ ప్రభాతవార్త



ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మల్లాపూర్ మండల లైన్స్ క్లబ్ అధ్యక్షులు రేవెల్లి తిరుపతి శనివారం రోజున కరపత్రాన్ని విడుదల చేశారు. ఈనెల 24వ తేదీన మండల కేంద్రంలోనీ గ్రామపంచాయతీలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని ముత్యంపేటలో ఆవిష్కరించడం జరిగింది. ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చే వారికి రేషన్ కార్డు ఆధార్ కార్డు తీసుకొని రావాలని అన్నారు.కార్యక్రమంలో మల్లాపూర్ లైన్స్ క్లబ్ చైర్మన్ రేవెల్లి తిరుపతి, లైన్స్ క్లబ్ మెంబెర్స్ సామల విష్ణు, దారవేణి జీవన్, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ దామ రాజేష్, ముత్యంపేట మాజీ సర్పంచులు వర్తినేని ప్రభాకర్ రావు,మారు ఆనంద రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ గొల్లపల్లి రామా గౌడ్, నడ కూడా మాజీ సర్పంచ్ ముద్దం రాజేందర్ రెడ్డి,తెడ్డు లక్ష్మారెడ్డి, పడిగెల మురళీధర్

## ఘనంగా ఉమామహేశ్వర కళ్యాణం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవం శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. విశ్వబ్రాహ్మణ మన్మయ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మామ్మాయి దేవి ఆలయంలో కళ్యాణ మహోత్సవం జరిపించారు. గత 33 ఏండ్లుగా నిర్విఘ్నంగా వైభవ పీఠంగా కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నారు. పుణ్యవచనంతో ప్రారంభమై అమ్మవారి అభిషేకం, కళ్యాణం, హోమం, కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదం అందజేశారు. కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం తోపాటు పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. సాయంత్రం స్వామివారిని గరుడ సేవపై పురవీధుల గుండా ఊరేగించగా



మహిళలు స్వామివారికి మంగళ హారతులు సమర్పించారు. కార్యక్రమంలో మన్మయ సంఘం సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త


## ఘనంగా ఉమామహేశ్వర కళ్యాణం

గంభీరావుపేట, ప్రభాతవార్త:





ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవం శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. విశ్వబ్రాహ్మణ మన్మయ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మామ్మాయి దేవి ఆలయంలో కళ్యాణ మహోత్సవం జరిపించారు. గత 33 ఏండ్లుగా నిర్విఘ్నంగా వైభవ పీఠంగా కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నారు. పుణ్యవచనంతో ప్రారంభమై అమ్మవారి అభిషేకం, కళ్యాణం, హోమం, కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదం అందజేశారు. కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం తోపాటు పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. సాయంత్రం స్వామివారిని గరుడ సేవపై పురవీధుల గుండా ఊరేగించగా మహిళలు స్వామివారికి మంగళ హారతులు సమర్పించారు. కార్యక్రమంలో మన్మయ సంఘం సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


## బోరు మోటర్ ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ పరిధిలోని 11 వ వార్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన బోరు మోటర్ ను శనివారం ప్రారంభించారు. 11వ వార్డులోని మార్కండేయ ఆలయ పరిసరాల ప్రజలకు నీటి కొరత తీవ్రంగా ఉండడంతో తక్షణం స్పందించిన పాలకవర్గం నూతనంగా బోరు మోటార్ ను ఏర్పాటు చేసి ఆ ప్రాంతంలోని నీటి సమస్య నివారణకు చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ, వార్డు సభ్యులు దేవసాని కృష్ణ లతోపాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం కోసం ఎదురు చూపు

ముస్తాబాద్ ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన పల్లటి రాజయ్యకు శుక్రవారం రోజు పక్షవాతం రావడంతో సిద్దిపేటలో లోహిత్ సాయి హాస్పిటల్లో చికిత్స అందిస్తున్నారు. రాజయ్యది చాలా నిరుపేద కుటుంబం రాజయ్య కుమారుడు శ్రీనాథ్ మా నాన్న ప్రాణాలు కాపాడండి అంటూ మా అమ్మ, అక్క, అన్న అందరూ అనారోగ్య కారణాలతో చనిపోయారు. ఇప్పుడు మా నాన్న ఈపరిస్థితిలో ఉన్నాడు దాతలు ఎవరైనా సహకరించి మా నాన్నను బ్రతికించండి అంటూ వేడుకుంటూన్నారు. ఎవరైనా దాతలు సహాయం చేయాలనుకునే వారు 9618751687 కు ఫోన్ పే చేయాలని కోరారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గంభీరావుపేట, ప్రభాతవార్త:



నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని పెద్ద కాలువ నుండి ఎలాంటి అనుమతి లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. ముందస్తు అనుమతి తీసుకోవాలని కోరారు.

## మాజీ ఎంపీపీ నీ ఓదార్చిన పోలీసు అధికారులు



రామగిరి ప్రభాతవార్త

కూతురు కోల్పోయిన దుఃఖంలో ఉన్నఉమ్మడి కమాన్ పూర్ మండల మాజీ ఎంపీపీ మల్యాల రాంచంద్రం గౌడ్ ను వారి కుటుంబ సభ్యులను శనివారం పోలీసు ఉన్నతాధికారులు పరామర్శించారు. కమాన్‌పూర్ గ్రామానికి చెందిన రాంచంద్రం గౌడ్ చిన్న కుమార్తె సుప్రజ ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో పెద్దపల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి. రాంరెడ్డి, గోదావరిఖని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం. మడత రమేష్ వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా సుప్రజ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన అధికారులు, తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా నిలవాలని, బాధను తట్టుకుని ముందుకు సాగాలని ఓదార్పు పలికారు. వారి మాటలు కుటుంబ సభ్యులకు కొంత ధైర్యం నింపాయి. అంతేకాక సుప్రజ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తమ ఆప్తులను పోలీసు అధికారులు స్వయంగా ఇంటికి వచ్చి పరామర్శించడం మానవీయతకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాద్ రావు, కమాన్‌పూర్ ఎస్ఐ కొట్టే ప్రసాద్ తదితరులున్నారు.

## అవయవ దాత బుద్దే పోశెట్టి సంస్మరణ సభ



ఓదెల, ప్రభాతవార్త:

సంస్మరణ సభను నిర్వహించిన కుటుంబ సభ్యులకు, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులుఅభినందనలు తెలిపిన సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ మాజీ ఆకుల మహేందర్ సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారిఓదెల మండల కేంద్రంలోకి చెందిన బుద్దే .పోశెట్టిగారు ప్రమాదవశాత్తు మరణించగా కుమారులు బుద్దె రాకేష్ ,కార్తీక్ అల్లుడు సంతోష పావని వారు కొందరికి ప్రాణదానం చేయడానికి ముందుకు వచ్చి అవయవ దానం చేసినారు. అతిథిగా పాల్గొన్న సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ ఆకుల మహేందర్ మీసా అర్జున్ రావు దొమ్మటి పోశెట్టి. గుండేటి ఐలయ్య యాదవ్ చేతుల మీదుగా జ్ఞాపికను అవయవాలు దానం చేసిన భార్య రమదేవీ కుమారులు రాకేష్ కార్తీక్ సంతోష్ పావని లకు అందజేసి అభినందనలు తెలిపినారు సమాజ హితం కాంక్షి ంచి అవయవదానం చేసిన కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్రమౌళి, ప్రతినిధులు అల్లం సతీష్, క్యాతం మల్లేశం, మెరుగు.సారంగం. అల్లం సతీష్. ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు పోలోజు రమేష్ చింతం వెంకటస్వామి. బి.నరేష్ లు అభినందనలు తెలిపినారు

## ఘనంగా రంజాన్ వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో రంజాన్ పవిత్ర మాసాన్ని పూర్తిచేసుకుని శనివారం ముస్లిం సోదరులు ఈద్గా , మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు అలేబలై నిర్వహించుకున్నారు. టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందంచక్రపాణి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రైతు మహోత్సవ సందర్శన



గంభీరావుపేట, ప్రభాతవార్త:

సిద్దిపేట జిల్లా నంగానూరు మండలం నర్మేట గ్రామంలో ఏర్పాటుచేసిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ సందర్శన కు శనివారం గంభీరావుపేట మండల రైతులు తరలి వెళ్లారు. నర్మేట ఆయిల్ ఫ్యాక్టరీ నందు 150 ప్రదర్శన స్థాలను ఏర్పాటు చేయగా వాటిని సందర్శించడానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు తరలి వెళ్లారు. రాష్ట్రంలోని రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఆయిల్ ఫాం ఫ్యాక్టరీనీ ఆదివారము రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్న దృష్ట్యా ముందస్తు సందర్శన ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. తరలి వెళ్ళిన వారిలో రైతులు గరిగంటి రాజనర్సు , కోటగారి లింగం, మలోతు నైతుల్య నాయక్ , అక్కపల్లి బాలయ్య, మల్యాల రాజేందర్, అజ్మీరా భాస్కర్ నాయక్, ఏవో ప్రవీణ్ నాయక్ లతోపాటు పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర పర్వదినాన్ని శాంతి, సామరస్య వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ఈద్గాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ అశోక్ కుమార్ స్వయంగా పరిశీలించారు. ప్రార్థనలకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. పండుగల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లావ్యాప్తంగా నిరంతర పెట్రోలింగ్ కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ పవిత్ర రంజాన్



పర్వదినం అందరి జీవితాల్లో ఆనందం, శాంతి, సౌభ్రాతృత్వం నింపాలని ఆకాంక్షించారు. ఎస్పి గ వెంట డిఎస్పి రాములు, మరయు ఇన్స్పెక్టర్ లు, ఎస్.ఐ లు ఉన్నారు.

## లక్ష్మీపూర్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు

### -పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీ ్మపూర్ గ్రామంలో రంజాన్ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మాజీ వీడీసీ అధ్యక్షుడు షేక్ సద్దాం నివాసంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సద్దాం కుటుంబ సభ్యులతో కలిసి పండుగ జరుపుకున్న వసంత సురేష్, ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా షేక్ సద్దాం మాట్లాడుతూ రంజాన్ పండుగ



క్రమశిక్షణకు, దాతృత్వానికి సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం మన భారతీయ సంస్కృతికి నిదర్శనమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సునీత లక్ష ్మణ్, బిఆర్ఎస్ నాయకులు శేఖర్ రెడ్డి, వంశీ, బాబు, మహేష్, శ్రీనివాస్, ప్రణయ్, స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు.

## బడ్జెట్ పెన్షనర్లను నిరాశ పరిచింది

### తెలంగాణ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



రాష్ట్ర బడ్జెట్ పెన్షనర్లను నిరాశ పరిచిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రములో 2024నుంచి రిటైరైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెన్షనరీ బెనిఫిట్స్ ఇప్పటికే 12వేల కోట్ల రూపాయలకు చేరుకున్నదని, ఈ ఆర్థిక సంవత్సరములో మరో 5వేల కోట్లకు పెరిగే అవకాశముందన్నారు. దశలవారీగా బకాయిల చెలింపునకు సమ్మతించినా.. ఆ దిశగా బడ్జెట్ కేటాయింపులు చేయక పోవడం శోచనీయమన్నారు. నిధుల కొరత ఉందన్న కారణంతో గ్రా ట్యూటీ, కమ్యూటేషన్, జీ పి ఎఫ్, లీవ్ ఏన్ క్యాష్మెంట్ వంటి కీలక ఆర్థిక ప్రయోజనాలు పెండింగ్ లో పెట్టడం తీవ్ర ఆందోళన కల్గిస్తుందన్నారు. పాత పెన్షన్ ప్రస్తావన బడ్జెట్లో లేకపోవడం విచారకరమన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లకు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు దాదాపు 23 లక్షల 51 వేల మందికి నగదు రహిత ఆరోగ్య భద్రత పథకాన్ని ప్రకటించడం కొంత ఊరటనిచ్చిందని, అయితే నగదు రహితం ఎంత వరకు అనేదాన్ని ప్రభుత్వం నివృత్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అ ధ్యక్షులు బొల్లంవిజయ్, ఉపాధ్యక్షులు పూసాల అశోక్ రావు, ఎం. డి. యాకుబ్, ఆర్గానైజింగ్ కార్యదర్శులు వెల్ములు ప్రకాష్ రావు, కొయడ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్, ఎం. డి. ఇక్బల్, పబ్బా శివానందం, కుందేళ్ల మురళి, సయ్యద్ యూసుఫ్, రజాక్, మహిళా కార్యదర్శులు అరిగేలా విజయలక్ష్మి ్మ, బొబ్బాటి కరుణ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన ఎబివిపి నాయకులు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

రెండు వేల ఇరవై ఆరు ఇరవై ఏడు సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ తహసిల్ చౌక్ వద్ద అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మల్యాల రాకేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిన్న జరిగినటువంటి బడ్జెట్ సమావేశాలలో అంకెల గారడితో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టిందని అన్నారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల హామీలు ఊహ కందలేనంత ఎత్తుగడలతో విద్యార్థులను నిరుద్యోగులను మభ్యపెట్టి విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తామని ప్రగల్భాలు పనికి కేవలం పేపర్ల ప్రకటనలకే పరిమితం అయిపోయిందని తెలిపారు. అధికారం వచ్చిన తర్వాత గత ప్రభుత్వం వలె విద్యారంగాన్ని పూర్తిగా తుంగలో తొక్కేస్తూ ఫీజురియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకుండా పేద బడుగు బలహీన మధ్యతరగతి విద్యార్థుల



భవిష్యత్తు లను గాలికి వదిలేసి అన్యాయం చేస్తుందని అన్నారు. ప్రవేశపెట్టిన బడ్జెట్ ను వెనక్కి తీసుకొని విద్యా రంగానికి పెద్దపీట వేసే విధంగా అధిక ప్రాధాన్యత కేటాయిస్తూ పదిహేను శాతం నిధులను కేటాయించాలని ఏబీవీపీ జగిత్యాల శాఖ డిమాండ్ చేస్తుంది. లేనియెడల అసెంబ్లీ జరుగుతున్న సమయంలోనే నిన్ను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మల్యాల రాకేష్ ,జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్ ,నగర కార్యదర్శి రాపాక నిఖిల్, రాహుల్, కిరణ్, విశాల్, శివ, భాను, రాజు శశాంక్, చందు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడానికి రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించిన సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ 475 అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా శాఖ అధ్యక్షుడు కొట్టాల తిరుపతిరెడ్డి మాట్లాడుత, ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించడంవల్ల విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు విద్యలో మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే విద్యార్థుల ప్రవేశాలు పెరగడమే కాక హాజరు శాతం కూడా గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు. గ్రామాల నుంచి పట్టణాలకు వెళ్లి చదువుకుంటున్న విద్యార్థులకు ఈ పథకం ఎంతో ఉపయోగకరమై వరంలాంటిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి. గోపాల్, గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, సంఘ కోశాధికారి చెలిమల జైపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు బి. భాస్కర్, సుమన్, డి. శ్రీకాంత్, వై. శ్రీనివాస్, విక్రమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకాన్ని అమలుచేయడానికిగానూ రాష్ట్రబడ్జెట్లో నిధులు కేటాయించిన సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ 475 అసోసియేషన్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. స్థానిక ఎస్‌కెఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ మూల్యాంకనకేంద్రం వద్ద శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘ జిల్లాశాఖ అధ్యక్షుడు కొట్టాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందించడంవల్ల విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తూ అభ్యసించవలసిన అవస్థలు తప్పాయన్నారు. చుట్టుపక్కల గ్రామాలనుండి పట్టణాలకు వెళ్లి చదువుకుంటున్న విధ్యార్థులకు ఈ పథకం వరంలాంటిదని అన్నారు. సిఎం బ్రేక్ ఫాస్ట్ మరియు మధ్యాహ్నభోజన పథకాల వల్ల ప్రభుత్వ కళాశాలల్లో ప్రవేశాల సంఖ్య పెరిగి, బలోపేతం కానున్నాయని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి అత్తినేని శ్రీనివాస్ , కోశాధికారి చెలిమల జైపాల్ రెడ్డి, రాజాగౌడ్ , బి. శ్రీహరి, కే. శ్రీహరి, జి. రచన, ఎస్ . సునిత, సమీన, సంధ్య, వి.మాధవి, ఎన్ .జానకి, ఎస్ . క్రాంతి, కె. సంతోష్ కుమార్ , జి. ప్రసాద్ , బి. శ్రీనివాస్ , బాలకృష్ణారెడ్డి, బి. భాస్కర్, చంద్రశేఖర్, ఎం.సుమన్, శ్రీకాంత్, అనిల్ , వై. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా జగిత్యాల పట్టణ మంచి నీళ్ల బావి ఈద్గా వద్ద, ఖిల్లా జగిత్యాల లో ముస్లిం మైనార్టీ సోదరులను ఆలింగనం చేసుకుని పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, కౌన్సిలర్లు పట్టణ నాయకులు, మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# మా ఎమ్మెల్యే.. రూటే సపరేటు..
# నాయకులంటే గిట్టదు.. ప్రజలంటే పట్టదు..

**బిఆర్ఎస్ నేత తీరుపై రెండోవ రౌండ్ టేబుల్ సమావేశంలో..**

**ఇక ఆయనతో మేము కొనసాగలేం.. తీర్మాణం..**

**వెంచర్‌లో రహస్యసమావేశం.. పార్టీ మారే ప్రసక్తేలేదు..**

**ఆయన తీరును మారుస్తాం..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

రాజకీయాలలో శాశ్వత శత్రువులు గానీ, శాశ్వత మిత్రులు గానీ ఉండరంటారు.. ఇక్కడ కావల్సిందల్ల లౌకికం.. సమయస్ఫూర్తి, నోటిమాటతీరు.. వాటికితగ్గ సొమ్ములు ఉండితీరాల్సిందే. ఈ నియోజకవర్గం అదృష్టమో.. దూరదృష్టమేమోకానీ.. ఇక్కడ గడిచిన 50 సంవత్సరాలలో ఏ రాజకీయ పార్టీకి చెందిన నాయకులు వచ్చిన ఎమ్మెల్యేగా గెలిచిన.. పలుమార్లు కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా పదవులు చేపట్టిన.. ఎంపిలుగా, రాజ్యసభ సభ్యులుగా కొనసాగిన ఆ మర్రిచెట్టు మహావృక్షాలలో మరో మొక్కలు పుట్టినట్లుగానీ, పుట్టిన మొక్కలు ఎదిగినట్లుగానీ ఎక్కడ దాఖలాలు లేవు. కరీంనగర్ పాతజిల్లా పరిధిలోని హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రథమశ్రేణి, ద్వితీయ శ్రేణి బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకుల మనోగాధలు.. వారి బాధలు నాటి నుండి నేటి వరకు పార్టీలు వేరైన.. నాయకులు వారే కాబట్టి.. అన్ని అనుభవిస్తునే

ఉన్నారు. అందులో భాగంగానే హుజురాబాద్ నియోజకవర్గంలో 2023 అసెంబ్లీ ఎన్నికలలో ఏడుసార్లు గెలిచిన ఈటల రాజేందర్‌ను ఎలగైన ఓడించాలని ఆ నేతలే ఒట్టేసుకుని.. పట్టుబట్టి ఆయనను ఓడించి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పాడికౌశిక్‌రెడ్డిని గెలిపించారు. ఆరుమాసాల పాటు నియోజకవర్గంలో అంత ప్రజాస్వామ్యం సవ్యంగానే కొనసాగింది. ఆ తర్వాత హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాలకు చెందిన నేతలతో ఎక్కడో ఒక చోట వారిలో అసంతృప్తులు, బుజ్జిగింపులు అన్ని శరమాములుగానే కొనసాగాయి. ఇటీవల హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో జరిగిన ఎన్నికలలో ఎంకిపెళ్లి.. సుబ్బి చావుకు వచ్చినట్లు బిఆర్ఎస్ పార్టీ ప్రథమ, ద్వితీయశ్రేణి నేతలకు ఎమ్మెల్యేపాడి కౌశిక్‌రెడ్డికి మధ్యన ఎక్కడ పొరబొచ్చాలు వచ్చాయో.. ఆ సంతృప్తి జాలలు ఒక్కసారిగా హుజురాబాద్ నియోజకవర్గాన్ని చుట్టుముట్టాయి. అందులో భాగంగానే నెల రోజుల క్రితం 50-60 మంది ఐదు మండలాల బిఆర్ఎస్ పార్టీ ప్రథమ శ్రేణిలో మొదటి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసుకుని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై అనేక ఆరోపణలు చేస్తూ తమ ఓటమికి ఆయనే కారకుడంటూ మున్సిపాలిటీ ఎన్నికలలో ఓటమిపాలైన నేతలతో పాటు మమ్ముల కేర్ చేయడంలేదంటూ.. ఫోన్ చేస్తే ఎత్తడం లేదంటూ అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్ మాట్లాడుతున్నాడంటూ ఆనాడు సమావేశంలో అక్కసు వెళ్లగక్కుక్కున నేతలు నెల రోజులు గడిచిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తీరు మారలేదంటూ " ఇక మా ఎమ్మెల్యే రూటే సపరేటు.. మేమంటే ఆయనకు గిట్టదు.. నియోజకవర్గ ప్రజలంటే పట్టదు " అంటూ శుక్రవారం రాత్రి జమ్మికుంట పట్టణ శివారులోని ఒక ప్రైవేట్ వెంచర్‌లో ఐదు మండలాలకు చెందిన 146మంది బిఆర్ఎస్ పార్టీ ప్రథమ, ద్వితీయ శ్రేణి నేతలు, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు, మాజీ సర్పంచులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ పార్టీ అధ్యక్షులు, పలువురు సర్పంచులు రెండోవ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తీరుతెన్నులపై ఒక్కొక్కరుగా మూడు గంటల పాటు సుదీర్ఘంగా వారి రోదనలు, వారి గాధలు, వారు అవమానపడ్డ తీరుతెన్నులు కడుపులో ఉన్న అక్కసుమొత్తం వెల్లగక్కినట్లు ప్రభాతవార్తకు పక్కా సమాచారం అందింది. కొంతమంది నేతలు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డ తీరుపై తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆయన మమ్మల్ని బలవంతంగా మున్సిపల్ వార్డులలో కౌన్సిలర్లుగా నిలబెట్టి మా డబ్బు ఖర్చు పెట్టించి, మా ఓటమికి కారకుడయ్యాడని పలువురు ఆరోపణలు చేయగా, మరికొందరు మేము ఫోన్ చేస్తే మా ఫోన్ లేపడు.. లేపిన చిదరించుకుంటాడు.. సరైన సమాధానం చెప్పడు. అధికారులకు ఎద్దైన అవసరం కోసం ఫోన్ చేయమంటే.. దాన్ని దాటవేస్తాడు.. ఒకరు లేనప్పుడు మరోకరి ముందు తమ గురించి లూజ్ టాకింగ్ చేస్తాడని, మమ్మల్ని అగౌరవపరుస్తాడని, ఆయన ఇంటికి వెళ్లిన మమ్మల్ని దేకడంలేదని వారు వెల్లబోసుకున్న రోదనలు అంత ఇంత కాదు. సర్పంచులుగా గెలిచాక కేసిఆర్‌తో తీసుకెళ్లి మాట్లాడిస్తానన్నాడు. మేము సమస్యలు చెప్పుకుంటామని ప్రాధేయపడినప్పటికి మా చెవిలో పువ్వులు పెట్టాడని మమ్మల్ని కలవనివ్వడంలేదని కేసిఆర్ బర్త్‌డే పార్టీలో ఆయనతో నిలబడి ఫోటో దిగుతే మమ్మలిన ఓర్వలేదని పలువురు వాపోయారు. నియోజకవర్గంలో అధికార పార్టీ నేతల ముందు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎన్నో అవమానాలకు గురవుతున్నారని, ఆయన పట్టించుకున్న పాపాన పోలేదని మరికొందరు ఆవేదన వ్యక్తం చేసారు.

**బిఆర్ఎస్ పార్టీ మారం.. మా ఆవేదనను పార్టీ అధిష్టానానికి వివరిస్తాం..**

హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి నియోజకవర్గంలోని ఏ స్థాయినేతలనైన చిన్నచూపు చూస్తున్నాడని, ఆయనకు గిట్టని సీనియర్ బిఆర్ఎస్ నాయకులను ఎన్నికల్లో ఓడించాడని, ఆధారాలు బిఆర్ఎస్ పార్టీ అధిష్టానానికి అందజేస్తామని పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రెండోవ రౌండ్ టేబుల్ సమావేశంలో వాడిగా, వేడిగా మాట్లాడారు. ఒక పార్టీ నేతలుగా మా సొంతడబ్బే లక్షల్లో ఖర్చు చేసుకున్నామని, ఆయన వల్ల మాకు ఒరింగేదిమిలేదని మరికొందరు వాపోయారు. రెండు సంవత్సరాల కాలంగా అనేక సందర్భాల్లో ఆయన వల్ల అవమానాలకు గురయ్యామని, మా కుటుంబ స్థితిగతులకు దూరమయ్యామని, మేమంత మొదటినుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలమే. మా వెంట ఉన్న నాయకుడు ఆయనకు ఎదురైన పరిస్థితుల దృష్ట్యా మమ్మల్ని కాదని ఆయన బిజెపి పార్టీలోకి వెళితే మేము బిఆర్ఎస్ పార్టీలోనే ఉండి, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించామని, నాయకులు సమావేశంలో తెగేసి చెప్పారు. మేమున్న బిఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వచ్చారని, మేము మరోపార్టీ మారబోమని, కొద్ది రోజులలో రెండు సంవత్సరాలలో జరిగిన సంఘటనలపై ఆధారాలతో యుక్తంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసిఆర్), కల్వకుంట్ల తారకరామారావు (కేటిఆర్), మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావులను కలిసి మా రోదన వెల్లబోసుకుంటామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు సమావేశంలో తీర్మాణించారు.

**గజ్వేల్‌లో కేసిఆర్ ఇంటి గేటు ముందు బైఠాయిస్తాం..**

2001 నుండి నాటి టిఆర్ఎస్, నేటి బిఆర్ఎస్ పార్టీలో 25సంవత్సరాలుగా కొనసాగుతున్నామని, 2004 నుండి 2021ముందు వరకు ఈటల రాజేందర్‌ను ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే..

మా మనోభావాలను కాలరాసి ఆయన బిజెపి పార్టీలోకి వెళ్లారని, అయిన మేము కేసిఆర్ వెంటే బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని, మేము పార్టీని వదిలి మరో పార్టీలోకి వెళ్లే ఆలోచనలు మాలో ఎవరికిలేవన్నారు. హుజురాబాద్‌లో ఎమ్మెల్యే తీరువల్ల మాకు జరుగుతున్న అన్యాయాన్ని బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం పట్టించుకోకపోతే రానున్న కొద్ది రోజుల్లో గజ్వేల్‌లోని కేసిఆర్ ఇంటి ముందు వెయ్యి వాహనాలలో వెళ్లి కేసిఆర్ ఇంటిముందు బైఠాయిస్తామని పలువురు నేతలు రౌండ్ టేబుల్ సమావేశంలో తేల్చిచెప్పారు. దానికి హుజురాబాద్‌కు చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకునికి బరువు, బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది. సమావేశం పెట్టుకున్న తీరు ప్రతివిషయం జిల్లా ప్రజానికానికి తెలవాలని ఇందులో దాపరికంలేదని నేతలు సమావేశంలో నేతుల నొక్కివక్కానించడం బట్టి చూస్తే.. ఎమ్మెల్యే తీరువల్ల తాము ఎంత విసిగిపోయామో.. ప్రజల ముందు ఉంచాలని వారు తీర్మాణించినట్లు తెలిసింది.

**మాకు గౌరవం లేదు.. ఆయనతో మేము ముందుకు సాగం..**

వయుస్సులో చిన్నవాడైన.. మెంబర్ ఆఫ్ లెజిస్లేట్ అసెంబ్లీ (ఎమ్మెల్యే) ఆ పదానికి, ఆ కుర్చికి, ఆ హోదాకి చట్టానికి తలొగ్గి ఇంతకాలంగా కళ్లకు అద్దుకుని తలపై ఎత్తుకుని మా నాయకుడు, మా

ఎమ్మెల్యే అని బొచ్చే చర్చుకుని ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నం.. అలాంటిది ఆయన మమ్ముల ఆవగింజంత కూడా గౌరవించడంలేదు. ఈటల రాజేందర్ హాయంలో మాకు తగిన గౌరవం దక్కింది. ఆయన ఒక నాయకుని ముందు మరోక నాయకుని గురించి, అతని బలం, బలహీనతల గురించి ఒక్క మాట మాట్లాడే వాడు కాదు.. మా అదృష్టమో.. మా దురదృష్టమో.. మమ్మల్ని మా ఎమ్మెల్యే అనరాని మాటలు అంటున్నాడు.. చేయరాని చేష్టలు చేస్తున్నాడు.. ఆయనతో మేము విసిగి వేసేత్తి పోయాం.. ఇక ఆయన వెంట ఉండి.. ముందుకు సాగలేము.. అలగని వెనక్కి తగ్గేదేలేదు.. అని నేతలు సమావేశంలో నేతలు తెగేసి చెప్పడం ఇటు నియోజకవర్గంలో.. అటు జిల్లాలో చర్చానీయాంశంగా మారింది.

**హుజురాబాద్ సమస్య.. బిఆర్ఎస్ అధిష్టానం దృష్టికి వెళ్లింది..**

శుక్రవారం రాత్రి జమ్మికుంట పట్టణ సమీపంలో ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డికి వ్యతిరేకంగా ఐదు మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ ప్రథమ శ్రేణి నాయకులు రెండోవ సారి రౌండ్ టేబుల్ సమావేశం పెట్టి ఆయనకు వ్యతిరేకంగా ఆయనతో తీరగొద్దంటూ.. ఆయనతో కలిసి పనిచేయద్దంటూ మాట్లాడిన మాటలు వీడియోలు, ఫోటోలు, సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కట్టడంతో బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం దృష్టికి వెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నియోజకవర్గ ప్రజల అభివృద్ధిని పక్కనపెట్టి నేతలను విస్మరించి.. పోలీస్ శాఖ ఉన్నతాధికారులతో పాటు ఇతర శాఖ అధికారులతో ప్రజలకు మేలు చేకూర్చని అంశాలపై జోక్యం చేసుకోవడంతో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ నేతలు, పోలీస్, రెవెన్యూ, పంచాయితీరాజ్ శాఖలతో పాటు అధికార పార్టీ నేతల ముందు నిరాధరణకు లోనైపోతున్నామని, ఐదు మండలాల నాయకులు చేసిన ప్రసంగాలు అధిష్టానం దృష్టికి వెళ్లినట్లు సమాచారం.





# కరీంనగర్ వార్త

## రాష్ట్ర పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి

కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:

నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి కె. విఘ్నేష్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి జూనియర్ బాలుర బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో 80 కేజీల విభాగంలో విఘ్నేష్ బంగారు పతకం సాధించాడని తెలిపారు. మార్చి 22 నుండి 24 వరకు హైదరాబాద్‌లో జరగనున్న 7వ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో విఘ్నేష్ పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు విద్యార్థిని, బాక్సింగ్ కోచ్ ఎ. రామకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం. ప్రసాదరావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత తదితరులు విద్యార్థిని అభినందించారు.



## హుజురాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేత ఖాయం: బల్మూరి వెంకట్...

కమలాపూర్: ప్రభాతవార్త.

వచ్చే ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారుహనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం దేశరాజ్‌పల్లి గ్రామానికి ఆయన ప్రభుత్వ విప్‌గా నియమితులైన తర్వాత తొలిసారిగా విచ్చేశారు.అంబాల నుంచి బైక్ ర్యాలీగా దేశరాజ్‌పల్లికి చేరుకున్న వెంకట్‌కు గ్రామ సర్పంచ్ మిట్టపల్లి మహేశ్వరి కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు,డప్పు చప్పులతో, పూల వర్షంతో, కోలాటాలతో,ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బల్మూరి వెంకట్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా స్నేహితుని ఇంట్లో శుభకార్యానికి హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలు చూపించిన ఆదరణ అభినందనీయమని పేర్కొన్నారు."హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయం. నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రణవ్ బాబుతో కలిసి హుజురాబాద్ అభివృద్ధికి కృషి చేస్తాం" అని బల్మూరి వెంకట్ తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై విమర్శలు గుప్పిస్తూ.. "ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడంలో విఫలమవుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధి కంటే కల్వకుంట్ల కుటుంబం కోసం బానిసత్వంగా వ్యవహరిస్తున్నారు." అని ఆరోపించారు."కౌశిక్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కావాలని కోరుకోవడం లేదు. కానీ మేము అభివృద్ధి కోసం పాటుపడతాం" అని బల్మూరి వెంకట్ అన్నారు."బల్మూరి వెంకట్ అనేటోడు పుట్టింది కాంగ్రెస్ పార్టీలోనే చచ్చేది కూడా కాంగ్రెస్ పార్టీలోనే. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం, బలోపేతం కోసం వెంకట్ తన వంతు పాత్ర పోషిస్తాడు" అని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో దేశరాజు పల్లి గ్రామ సర్పంచ్ మిట్టపల్లి మహేశ్వరి కుమారస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్, డైరెక్టర్ కృష్ణ, ఇస్తారి, రమేష్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన రవాణా,బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాల ఆహ్వాన



పత్రికను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి,హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ లకు ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు ఆహ్వాన పత్రికను అందజేశారు. మంత్రులను శాలువాతో సన్మానం చేసి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మెమొంటోను అందజేశారు. శ్రీరామనవమికి కరీంనగర్ ఇన్చార్జి మంత్రి, మంత్రి పొన్నం ప్రభాకర్ లను హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్ ధర్మకర్తలు పరమేష్, నారాయణరెడ్డి, రాజేందర్,మల్లేష్, రామ్ రెడ్డి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.....

## ఇల్లందకుంట సర్పంచ్ దార సురేష్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

ఇల్లందకుంట గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఇల్లందకుంట సర్పంచ్ దార సురేష్ అన్నారు.గ్రామంలోని ఐదవ వార్డులో గల ఎస్సీ కాలనీలోని స్కూలుకు వెళ్ళే ప్రధాన రోడ్డుపై చెత్త పేరుకుపోవడం వల్ల రోడ్డు అపరిశుభ్రంగా ఉందని వార్డు ప్రజలు వార్డ్ సందర్శనకు వచ్చిన సర్పంచ్ కి



తెలియజేశారు. సర్పంచ్ దార సురేష్ వెంటనే స్పందించి కుండీలను (గాజులు) ఏర్పాటు చేశారు. సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించి సర్పంచ్ దార సురేష్ కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. 5వ వార్డులో నెలకొన్న పలు సమస్యలను వార్డు ప్రజలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తానని సర్పంచ్ దార సురేష్ హామీ ఇచ్చారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఈద్‌ఉల్‌ఫితర్ (రంజాన్) వేడుకలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

ఆత్మపరిశుద్ధి, పాపప్రక్షాళనం, దాన ధర్మాచరణము, విశ్వ మానవతా ప్రబోధము, స్నేహ సౌభాతృత్వం, శాంతి సామరస్యాలకు ప్రతీకగా జమ్మికుంట,బిజిగీర్ షరీఫ్ గ్రామంలో దాదాపు వందలాది ముస్లింలు శనివారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ఈద్‌ఉల్‌ఫితర్ (రంజాన్) పండుగను జరుపుకున్నారు. దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ నెలసరి



రోజాలను కఠిన నియామాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో పాటించిన ముస్లింలు శుక్రవారం నాటి రాత్రి షవ్వాల్ నెల చంద్ర దర్శనంతో రోజాలను (ఉపవాసాలను) విరమించి రంజాన్ పండుగను సాంప్రదాయ బద్దంగా జరుపుకున్నారు!! పండుగా రోజున తయారుచేసిన తీపి వంటకం అయిన షిర్ ఖుర్మాను స్వీకరించిన అనంతరం నూతన వస్త్రాలు ధరించి స్థానిక ఈద్గా మైదానంలో ఈద్‌ఉల్‌ఫితర్ పండుగ ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు!! స్థానిక ఈద్గాల వద్ద మత గురువులు మోలానా మొహమ్మద్ నౌమాన్ హష్మి చదివి వినిపించిన ఖురాన్ లోని సూక్తులను అల్లాహ్ ఆదేశాలను ముస్లిం సోదరులు ఆలకించారు!! దాన గుణానికి నిదర్శనంగా పేదలకు ఫిత్ర వస్త్ర దానంతో పాటు షీర్ ఖుర్మా ను పంచారు!! ఇతర మతాలకు చెందిన తమ మిత్రులకు, ఇరుగుపొరుగు వారితో పరస్పరం అలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ పండుగ సందర్భంగా పెద్దలు పిల్లలకు ఈది (నగదు రూపంలో బహుమానం) ఇవ్వడం సాంప్రదాయం!! ఈ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ తెలుపుతూ సందడిగా కనిపించారు!! ఇటీవలే ఎన్నికైన బిజిగిర్ షరీఫ్ 9వ వార్డు సభ్యులు మొహమ్మద్ నయీముద్దీన్ కి ఈద్గా వద్ద శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి, సయ్యద్ సమీర్, ఈద్గా !!దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్;దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫీక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు అహమ్మద్, లతీఫ్ హుస్సేన్!! జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## మండలము లో ఘనంగా రంజాన్ వేడుకలు..

వీణ వంక,ప్రభాత వార్త :



వీణ వంక మండల కేంద్రంతో పాటు మండలములోని చల్లూరు ఈద్గా లలో శనివారము రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు నెల రోజుల ఉపవాస దీక్షలను భక్తి శ్రద్ధలతో ఆయా గ్రామాల్లోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్,మత పెద్దలు అమినోద్దేన్, నజీరోడ్డీన్, కలిమొద్దీన్ధ్,మతీన్,సోహెల్, అజాసు తో పాటు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## ప్రభుత్వ విప్, డాక్టర్ బల్మూరి వెంకట్ కు ఘన స్వాగతం

**-- హుజురాబాద్ లో డంపింగ్ యార్డ్ సమస్య పై వినతి పత్రం**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ప్రభుత్వ విప్ గా ఎంపికైన తరువాత ఎమ్మెల్సీ, డాక్టర్ బల్మూరి వెంకట్ మొదటిసారిగా హుజురాబాద్ పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఆయనకు ప్రభుత్వ విప్ పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పలువురు ప్రజా సంఘాల నాయకులు డంపింగ్ యార్డ్ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పలువురు కలిసి డంపింగ్ యార్డ్‌ను జనావాసాలకు దూరంగా తరలించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. పట్టణ పరిసర ప్రాంతాల్లో డంపింగ్ యార్డ్ వల్ల గాలి, నీటి కాలుష్యం పెరిగే ప్రమాదం ఉందని స్థానికులు వివరించారు. ముఖ్యంగా గ్రామాలు, కాలనీలకు సమీపంగా చెత్త యార్డ్ ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దీనిపై తక్షణ చర్యలు తీసుకుని, యార్డ్‌ను మార్చాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**-- నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తా... ఎమ్మెల్సీ వెంకట్...**

వచ్చే ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. కమలాపూర్ మండలం దేశరాజ్‌పల్లి గ్రామానికి ఆయన ప్రభుత్వ విప్‌గా నియమితులైన తర్వాత తొలిసారిగా విచ్చేశారు. అంబాల నుంచి బైక్ ర్యాలీగా దేశరాజ్‌పల్లికి చేరుకున్న వెంకట్‌కు గ్రామ సర్పంచ్ మిట్టపల్లి మహేశ్వరి కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు, డప్పు చప్పుళ్ళతో, పూల వర్షంతో, కోలాటాలతో, ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బల్మూరి వెంకట్ మాట్లాడుతూ... తొలిసారిగా స్నేహితుని ఇంట్లో శుభకార్యానికి హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలు చూపించిన ఆదరణ అభినందనీయమని పేర్కొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయం అని, నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబుతో కలిసి హుజురాబాద్ అభివృద్ధికి కృషి చేస్తాం అని బల్మూరి వెంకట్ తెలిపారు. శాసనసభ మండలి సమావేశాలు ముగిసిన తర్వాత,హుజురాబాద్



నియోజకవర్గం అభివృద్ధి కోసం, నియోజకవర్గంలోని దేవదాయ శాఖ, ఎండోమెంట్ ఫండ్స్, రోడ్లు రవాణా, బ డ ్ ె ల ు , నియోజకవర్గంలోని ప్రతి అభివృద్ధి పనులను నియోజకవర్గానికి అందుబాటులో ఉండి పనులన్నీ చేస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపితం చేస్తామని, రాబోయే జనరల్ ఎలక్షన్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని అన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజల సమస్యలు గురించి మాట్లాడటం కంటే కేసీఆర్ కుటుంబానికి బానిసగా వారి కుటుంబ సభ్యులు చెప్పిన మాటలు కాంగ్రెస్ ను, విమర్శించే విధంగా అసెంబ్లీలో మాట్లాడడం జరుగుతుంది తప్ప హుజురాబాద్ నియోజకవర్గం సమస్యల గురించి మాట్లాడటం లేదని, కౌశిక్ రెడ్డి కి హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కావాలని లేదని అని విమర్శించాడు. కానీ మేము అభివృద్ధి కోసం పాటుపడతాం అని బల్మూరి వెంకట్ అన్నారు.



బల్మూరి వెంకట్ అనేటోడు పుట్టింది కాంగ్రెస్ పార్టీలోనే... చచ్చేది కూడా కాంగ్రెస్ పార్టీలోనే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేశరాజు పల్లి గ్రామ సర్పంచ్ మిట్టపల్లి మహేశ్వరి కుమారస్వామి, మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్, డైరెక్టర్ కృష్ణ, ఇస్తారి, రమేష్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేదలకు లబ్ధి: వొడితల ప్రణవ్..

కమలాపూర్: ప్రభాతవార్త.

కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలకు హాజరైన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామని, దాంట్లో భాగంగా శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధులు కేటాయించామని ప్రణవ్ అన్నారు. భీంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా ప్రణవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఘన



స్వాగతం పలికారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ, నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా ఆర్థిక చేయూత అందిస్తున్నామని, దీని ద్వారా లబ్ధిదారులకు సొంతింటి కలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు వరసలో ఉంటున్నామని అన్నారు. "ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు మరింత లబ్ధి చేకూరుతుంది. ఏప్రిల్, మే నెలలోనే రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లకు కేటాయిస్తున్నాం. అర్హులైన లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందవద్దు, అర్హులైన వారికి విడతలుగా ఇళ్లను కేటాయిస్తాం" అని ప్రణవ్ తెలిపారు. ఈ



కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాసాల శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్, మండల సీనియర్ నాయకులు మ్నోట కుమారస్వామి, శ్రీకాంత్, మాట్ల రమేష్, పుల్ల శోభన్ బాబు, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చేరాల రోహిత్, ధర్మల శ్రీకాంత్, ఎం డి ఆసిఫ్, రమేష్, చంద్రమోళి, నవీబ్, శరత్, వదలు, రవి చందర్, రవి, తదితరులు పాల్గొనారు.

# మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనం

### తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు

పెద్దపల్లి, ప్రభాతవార్త: మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనం అని తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పేర్కొన్నారు. శనివారం పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని చందపల్లి వద్ద గల ఈద్గా సమీపంలో ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. రంజాన్ మాసం క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, సోదర భావాన్ని



పెంపొందిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు ములుగూరి కమల్, మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, ముస్లిం మతపెద్దలు మరియు మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ జీసస్‌కు విస్తృత సన్నాహాలు

### ఏప్రిల్ 4న గోదావరిఖనిలో ర్యాలీ నిర్వహణకు పిలుపు

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని స్థానిక గ్లోరియస్ చర్చ్‌లో శనివారం "రన్ ఫర్ జీసస్" కార్యక్రమానికి సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించారు. అన్ని సంఘాలకు చెందిన పాస్టర్లు, పెద్దలు, నాయకులు పాల్గొని ర్యాలీ నిర్వహణపై చర్చించారు. ఏప్రిల్ 4న జరగనున్న రన్ ఫర్ జీసస్ ర్యాలీని విజయవంతం చేయడానికి ప్రతి సంఘం నుంచి విశ్వాసులు, పాస్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా యేసు ప్రభువు ప్రేమ, శాంతి సందేశాన్ని సమాజానికి చేరవేయాలని,



క్రైస్తవుల ఐక్యతను మరింత బలపరచాలని వారు తెలిపారు. సమావేశంలో ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పాస్టర్ ఎం. మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాస్టర్ పి. డిలైట్ నతనియేల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పాస్టర్ కె. దాస్, జాయింట్ కార్యదర్శి పాస్టర్ జె. ప్రజార్సి, ఖజానాదారు పాస్టర్ ఈ. థామస్ పాల్గొన్నారు. అలాగే ఎగ్జిక్యూటివ్ సభ్యులు పాస్టర్ ఎ. రవి వర్మ, పాస్టర్ పి. ప్రసన్న, పాస్టర్ టి. ప్రభాకర్, పాస్టర్ పల్లె శాంతిరాజ్ హాజరయ్యారు. సీనియర్ దైవజనులు పాస్టర్ మేరక్క, పాస్టర్ ఎస్. ఐజయ్య, పాస్టర్ లక్ష్మణ్ జాకబ్, పాస్టర్ ఐజయ్య (హెబ్రోన్ చర్చ్) సమావేశానికి హాజరయ్యారు. అదేవిధంగా ప్రముఖ నాయకులు ఆర్. జిమ్మీ బాబు, రాజారావు, దయానంద్ గాంధీతో పాటు వివిధ సంఘాలకు చెందిన నాయకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. ర్యాలీని శాంతియుతంగా, ఘనంగా నిర్వహించేందుకు సమన్వయంతో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.

# పెద్దపల్లి వార్త

## రంజాన్ పండుగ శాంతి సహనాలకు ప్రతీక

### పెద్దపల్లి డీసీపీ బి రామ్ రెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రంజాన్ పండుగ శాంతి సహనాలకు ప్రతీక అని పెద్దపల్లి డీసీపీ బి రామ్ రెడ్డి అన్నారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 5 ఇంక్లైన్ వద్ద ఉన్న ఈద్గాను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేస్తూ తెలిపారు. బి రామ్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం శాంతి, సహనం, దయ, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో ప్రశాంతమైన శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఉపవాస దీక్షల ద్వారా సేవా భావంతో ముందుకు సాగాలని సూచించారు. రంజాన్ పర్వదినాన్ని శాంతియుతంగా జరుపుకునేలా పోలీస్ శాఖ అన్ని విధాలుగా బందోబస్తు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా, పరస్పరం సహకరించి పండుగను ఆనందంగా జరుపుకోవాలని బి రామ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి రామ్ రెడ్డి వెంట గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

## పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

### -సర్పంచ్ నర్ల కనకమ్మ పొలురాజు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం అని సర్పంచ్ నర్ల కనకమ్మ పొలు రాజు వెల్లడించారు. శనివారం పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలోని 6, 7 వ వార్డుల్లో శానిటేషన్ డ్రైవ్, డ్రైనేజీ క్లీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా 1, 8, 9 వ వార్డులలో పాడైపోయిన హ్యాండ్ బోర్లకు మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా నర్ల కనకమ్మ పొలురాజు మాట్లాడుతూ గ్రామస్తుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. వేసవి కాలం దృష్ట్యా గ్రామస్తులకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే స్పందించి ఈ మరమ్మతులు చేయించినట్లు తెలిపారు. తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా పంచాయతీ తరపున అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పర్స లక్ష్మీ శంకర్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు మండలంలోని ప్రజా ప్రతినిధులు ముస్లిం సహోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు కుల మతాల అతీతంగా జరుపుకున్నారు ముస్లిం సోదరులకు ఆంజనేయ స్వామి మాలాధారణ లో ఉన్న స్వామి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు

## జిల్లా కార్యవర్గ సభ్యుడిగా సిరికొండ కొమురయ్య ఎన్నిక

జూలపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ నియామకం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు సహకారంతో జిల్లా అధ్యక్షులు రాజ్ ఠాకూర్ మక్కా సింగ్ జూలపల్లి మండలానికి చెందిన సిరికొండ కొముర య్యను పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీలో జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమించినందుకు విజయరమణా రావు కు, రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

# లేబర్ కోడ్ల రద్దుకై మహా ధర్నా

### మార్చి 23న హైదరాబాద్‌లో భారీ నిరసనకు సిద్ధం

గోదావరిఖని, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక నియమావళులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 23న హైదరాబాద్‌లో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు కార్మికుల సంఘం ఆధ్వర్యంలో శనివారం మహా ధర్నా పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర వ్యవస్థాపక కార్యదర్శి రాజేశం మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక నియమావళులు కార్మిక హక్కులను హరించే విధంగా ఉన్నాయని విమర్శించారు. కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ హైదరాబాద్‌లోని కార్మిక కమిషనర్ కార్యాలయం వద్ద జరిగే మహా ధర్నాకు పెద్ద సంఖ్యలో కార్మికులు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నరేష్‌తో పాటు నాయకులు రాజేందర్, గడ్డిరాజు, కిష్టయ్య, సురేష్, కృష్ణ, భారత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్, రాజ్ గురు సుఖ్ దేవ్‌ల ఆశయాలను ఎలుగెత్తి చాటుదాం

### ఏఐఎఫ్టీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి. రత్నకుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త: భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ల ఆశయాలను ఎలుగెత్తి చాటుదాం అని ఏఐఎఫ్టీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి. రత్నకుమార్ పిలుపునిచ్చారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బాబు జగజ్జీవన్



రామ్ విగ్రహం వద్ద షహీద్ భగత్ సింగ్ 95వ వర్ధంతి కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టి. రత్నకుమార్ మాట్లాడుతూ మార్చి 23వ తేదీన పల్లె పల్లెనా, పట్టణాల్లో సామ్రాజ్యవాద అధర్మ యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ సభలు సమావేశాలు జరుపుకోవాలని కోరారు. ప్రపంచ దేశాలపై ఆధిపత్యం కోసం అమెరికా ఎగదోస్తున్న యుద్ధాలను ఖండిస్తున్నామని పేర్కొన్నారు. చమురు సంక్షోభం వల్ల సామాన్య మానవుల ఆర్థిక వ్యవస్థలు అతలకుతలం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టీయూ జిల్లా నాయకులు కోరేపు మల్లేష్, బుద్దుల రమేష్, రైతు కూలీ సంఘంరాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం, రవీందర్, మహేందర్, అరుణోదయ నాయకులు తిర్రి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం నిరుపేద యువతి వివాహానికి చేయూత

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఓ నిరుపేద ముస్లిం యువతి వివాహానికి మున్సిపల్ 3వ వార్డు బిజెపి పార్టీ కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ ఆర్థిక సహాయం అందించి చేయూత నందించారు. సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి నిరుపేదల వివాహాలకు సహకరించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం యువత, ప్రజలు కౌన్సిలర్‌ను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సానుభూతి, సోదర భావాన్ని పెంపొందిస్తాయని వారు అన్నారు.



## ఉపాధి హామీ కూలీలకు 600 చెల్లించాలి.....

### సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

ఉపాధి హామీ కూలీలకు రోజువారి కనీస కూలి రూ 600 నిర్ణయించాలని,200 రోజులకు పని దినాలు పెంచాలని,ఉపాధి హామీ కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్ డిమాండ్ చేశారు.శనివారం రోజున జమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామంలో ఉపాధి కార్మికుల పని ప్రదేశాన్ని సందర్శించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతంలో ఉన్న నిరుపేద వ్యవసాయ కూలీలకు గ్యారంటీ పని భద్రత అయినటువంటి ఉపాధిహామీ చట్టాన్ని ప్రతి యేట బడ్జెట్లో కోతలు పెట్టి నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతున్నాయని కరపత్రాలు పంపిణీ చేసి కార్మికులకు వివరించారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి వివిజి రాంజి అనే పేరుతో ఇరువై ఐదు రోజులు పని దినాలు పెంచినట్లు, ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటుంది కానీ అంతర్గతంగా నిధులు కోత పెట్టి, గతంలో కేంద్రమే 90!! నిధులు చెల్లించేదని దానిని తగ్గించి 60!! శాతానికి కుదించిందని రాష్ట్ర ప్రభుత్వాల మీద 40!! చెల్లించాలని భారం మోపడం వెనుక, రానున్న రోజుల్లో ఈ యొక్క పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతుందని ఆరోపించారు.ఒకపక్క పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో గ్రామీణ ప్రాంత పేద ప్రజల కొనుగోలు శక్తి క్షీణించిందని, పేదరికం పెరిగిపోతుందని ఆర్థిక అసమానతలు ఏర్పడ్డాయని, దానికి తగ్గట్లుగా పని దినాలు పెంచి, కనీస కూలీ రూ 600 కు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కన్నాం సదానందం, గ్రామ కమిటీ సభ్యులు వేముల సత్యం తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండి వార్త



## ఘనంగా రంజాన్ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని కొత్త ఈద్గాహ్ వద్ద ముస్లిం సహోదరులు ఈద్ ఉల్ ఫిత్ (రంజాన్ పండుగ)వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ వేడుకలు మస్జీద్ అక్సా ఇంతేజామి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముస్లిం మత గురువు హాఫిజ్ ముసద్దిక్ అహ్మద్ ఈద్గాహ్ లో రంజాన్ గొప్పదనం గురించి ప్రసంగించారు తర్వాత ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ వైస్ చైర్ పర్సన్ పేరుమండ్ల మానస గంగయ్య గౌడ్ రెండవ వార్డ్ కౌన్సిలర్ కొట్టే సునీత అశోక్ సంగం అధ్యక్షులు మహమ్మద్ సాదుల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ అజ్గర్ అలీ కోశాధికారి మహమ్మద్ నాసర్ జలీల్ సీనియర్ పత్రిక ఏజెంట్ మహమ్మద్ నజీర్ మహమ్మద్ చాంద్ పాషా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రజాక్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ జహంగీర్ తో పాటు పలువురు ముస్లిం సోదరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ముస్లింలకు ప్రభుత్వ తోఫా అందజేసిన ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మహిళలకు రంజాన్ పండుగ సందర్భంగా అందిస్తున్న నూతన వస్త్రాలను ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు చేతుల



మీదుగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, కుల మతాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో నడిపించడం జరుగుతుందని అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లింలకు అందిస్తున్న నూతన వస్త్రాలను వారికి అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాల వారిని సమానంగా చూస్తుందని కులమతాలకు అతీతంగా అందరం కలిసిమెలిసి ఉండాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మణ్ గ్రామశాఖ అధ్యక్షులు సురేష్,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ వెంకట్ ను సన్మానించిన మండల కాంగ్రెస్ నేతలు

వీణ వంక,ప్రభాత వార్త:

ప్రభుత్వ విప్ గా బల్మూరి వెంకట నర్సింగ రావు నియామకం తర్వాత



తొలిసారి గా శనివారం హుజురాబాద్ నియోజక వర్గం కు విచ్చేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి,మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి జడల శ్రీకాంత్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం సురేందర్ రెడ్డి నేతలు అడిగొప్పుల వెంకన్న, మందారపు నరేష్, రవీందర్, ఎలబాక సదయ్య, గుంపుల గట్టయ్యా,కండె మహేందర్ ల తో పాటు 50 మంది ఆయనకు ఘన స్వాగతం పలికి,శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలో రంజాన్ వేడుకలు శనివారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిలందరూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత గురువు ముఫ్తీ షాకీర్ రంజాన్ పండుగ ప్రాముఖ్యతను, విశిష్టతను వివరించారు. పేదలకు సాయం చేయాలని, ప్రజలందరూ ధనిక, పేద తేడా లేకుండా పండుగ ప్రతి ఒక్కరూ పండుగ జరుపుకోవాలని కోరారు. అనంతరం ఒకరికొకరు ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. సమాధుల వద్ద ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత గురువులు ముఫ్తీ షాకీర్, జామే మస్జిద్ ఈద్గా, ఖబరస్తాన్ మేనేజ్ మెంట్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, ఏక్ మినార్ మసీద్ అధ్యక్షులు జలాలుద్దీన్ అక్బర్, గఫార్, ఖాలీక్ హుస్సేన్, ఇమ్రాన్, హబీబ్, అల్నీ, సలీం, ముషు, అశు, జానీమియా, మక్సూద్, మురాద్ తదితరులు పాల్గొన్నారు. రంజాన్ పండుగ పురస్కరించుకుని ఈద్గాలో జరుగుతున్న ప్రార్థనలకు మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని హాజరై ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిలర్లు తాళ్లపల్లి రమేష్ గౌడ్, గోస్కుల రాజ్ కుమార్, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, ఆర్ఐ కిరణ్, నాయకులు కోయల్కార్ బాలాజీ, ఉప్పు శ్రీనివాస పటేల్, ఎస్కే జలీల్ తదితరులు పాల్గొన్నారు.



## అక్షర హై స్కూల్ విద్యార్థులకు నవోదయ లో సీట్లు

రామడుగు ప్రభాతవార్త



ఇటీవల ప్రకటించిన నవోదయ ఎంట్రన్స్ 2026 ఫలితాలలో మండలంలోని గోపాల్ రావు పేట అక్షర హై స్కూల్ విద్యార్థులు డి.ఆరోహి, అ.శివమనితేజ, జి.నిక్షిత ముగ్గురు విద్యార్థులు 202627 విద్యా సంవత్సరానికి గాను అర్హత సాధించారని కరస్పాండెంట్ మినుకుల మునీందర్ తెలియజేశారు. విద్యార్థులకు పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు.డి .ఆరోహి ఓవరాల్ గా 16 వ ర్యాంక్, అ.శివమనితేజ 19 వ ర్యాంక్, జి.నిక్షిత 107 వ ర్యాంక్ సాధించారన్నారు.ప్రతి సంవత్సరము నవోదయ లో సీట్లు సాధిస్తూ నాణ్యమైన విద్యకు అక్షర హై స్కూల్ చిరునామాగా నిలిచిందని డైరెక్టర్ రాధ, ఉపాధ్యాయులు కొనియాడారు.

## దేశ పునర్నిర్మాణమే బిజెపి లక్ష్యం.....

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి,

### కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



దేశ పునర్నిర్మాణమే బిజెపి లక్ష్యమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు.శనివారం జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల ముఖ్య కార్యకర్తలు బిఎల్ఓ 2 , పోలింగ్ బూత్ అధ్యక్ష ,కార్యదర్శులతో 24 గంటల (ఒకరోజు) శిక్షణ తరగతులు జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 210 మంది కార్యకర్తలు శిక్షణకు హాజరై పార్టీ నియమావళి, క్రమశిక్షణ ,దేశభక్తి అనేక అంశాలపై శిబిరం నిర్వహణ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి వెంకటరామరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, కార్యక్రమం ప్రభారి పుప్పాల రఘు, ఓబీసీ మోర్చాజిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, ప్రశిక్షణ జిల్లా సహ కన్వీనర్ గుజ్జ శ్రీనివాస్, నరేల్ల ప్రవీణ్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ గణపతి, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వినాశనం పోయి... వికాసం వస్తోంది

### -- రాష్ట్ర బడ్జెట్‌పై వొడితల ప్రణవ్ హర్షం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

గత పదేళ్ల విధ్వంసం తర్వాత రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించేలా ప్రస్తుత బడ్జెట్ ఉందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కొనియాడారు. శుక్రవారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు సమన్యాయం చేసేలా ఉందంటూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సమాజంలోని ప్రతి వర్గానికి లబ్ధి చేకూరేలా సమతుల్యమైన కేటాయింపులు జరిగాయని, ఉపాధి కల్పన, మౌళిక సదుపాయాల అభివృద్ధి, ఎన్నికల హామీలైన ఆరు గ్యారెంటీలను అమలు చేసే దిశగా బడ్జెట్ రూపకల్పన జరిగిందని ప్రణవ్ అన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన కుటుంబ జీవిత బీమా పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 22వ తేదీ (ఆదివారం) నుండి రైతు భరోసా నిధులను విడుదల చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికీ సుపరిపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని, దానికి అద్దం పట్టేలా ఈ బడ్జెట్ ఉందని కొనియాడారు.

# ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక రంజాన్

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:

ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక రంజాన్ అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలోని శనివారం రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ మాసం త్యాగం, సహనం, దయ, సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ, మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. నెల రోజుల పాటు ముస్లిం సోదరులు కఠోర ఉపవాస దీక్షలు చేసి వారు కోరిన కోర్కెలు ఫలించాలని ఆకాంక్షించారు. వేములవాడలో ముస్లిం సోదరులు గత 10



సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న పరిష్కారం కానీ షాదిఖానా నిర్మాణానికి 80లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే షాదీ ఖానా నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు.

# రుద్రంగిలో ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

రుద్రంగి ప్రభాత వార్త :



రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించి, అక్రమ నిర్మాణాలనుఅరికట్టాలని రుద్రంగి మండల కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ప్రజాప్రతినిధులు, అధికారులను కోరారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ గ్రామ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 3 ఎకరాల స్థలం కేటాయించారని, హద్దులు లేకపోవడంతో కబ్జలు చేస్తున్నారన్నారు. ప్రభుజ్వూనియర్ కళాశాల స్థలంలో ఇందిరమ్మ ఇండ్లకు పర్మిషన్ ఎలా ఇచ్చారని అధికారులకు, ప్రజాప్రతినిధులకే తెలుసన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల భూమిలోచేస్తున్న అక్రమ నిర్మాణాలను నిలిపి వేసి వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే, అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగం మహేష్,చెప్యాల గణేష్, గండి శ్రీనివాస్, గసికంటి అరుణ్, ఎనుగు రాజు, గండి అశోక్, ఇప్ప నరేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు

ప్రభాతవార్త కోనరావుపేట

కేంద్ర ప్రభుత్వ ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ నిధులు మంజూరయ్యాయని కొనరావుపేట మండల బిజెపి అధ్యక్షులు మిర్యాలకర్ బాలాజీ అన్నారు శనివారం మండల కేంద్రంలో బిజెపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర అధికార గ్రామాల అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని పలు గ్రామాలకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా కోటి 1.57 లక్షల నిధులు మంజూరు, చేశారని కొలనూరు గ్రామానికి 20 లక్షలు గ్రామపంచాయతీ భవనం, మరియు ధర్మారం 20 లక్షలు గ్రామపంచాయతీ భవనం,మరియు రోడ్డు 5 లక్షలు డ్రైనేజ్ 5 లక్షలు పల్లీ ముక్తా గ్రామపంచాయతీ 20 లక్షలు, అజ్మీరా తండా 20లక్షలు గ్రామపంచాయతీ భవనం, కమ్మరిపేట తండా 20 లక్షలు , సేవలాల్ తండా 20లక్షలు వట్టిమల్ల ఎంపీపీ ఎస్ 2 లక్షలు నిధులు మంజూరు చేశారని ఈ నిధుల మంజూరు కోసం సహకరించిన రాష్ట్ర



అధికార ప్రతినిధి చెన్నమనేని వికాస్ఆ గ్రామాల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు మండలంలోని అన్ని గ్రామాల లో కేంద్ర నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని అన్నారుఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, ఉప అధ్యక్షులు చింతల పరుశురాం మండల కోశాధికారి మైలారం వెంకటేష్, బీజేపీ సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎక్కలదేవి జలంధర్, సీనియర్ నాయకులు జింక వెంకటి,మొతుకు మోహన్, యశోద రాజు , బైరగోని శ్రీను ,కదర్ల వికాస్, మల్యేణి విజయ్,పిల్లివెంకటి ,మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# రైతు ఉత్సవానికి తరలిన రైతులు

రుద్రంగి ప్రభాత వార్త :



రాష్ట్ర ప్రభుత్వం సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట గ్రామంలో నిర్వహిస్తున్న తెలంగాణ రైతు మహోత్సవానికి రుద్రంగి నుండి ఎంసీ చైర్మన్‌చెలుకల తిరుపతి, వ్యవసాయ అధికారులు, దాదాపు 50 మంది రైతులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతుమహోత్సవంలో 150 ప్రదర్శన స్టాళ్లు, రైతులు, శాస్త్రవేత్తల చర్చ గోష్టి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ స్టాల్లో ఆధునిక పద్ధతులైన వ్యవసాయ పరికరాలు,నూతన వంగడాలు, కూరగాయల సాగుపై అవగాహన కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రభాతవార్త కోనరావుపేట:** కోనరావుపేట మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే మసీదులకు చేరుకున్న భక్తులు ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించి, దేశం శాంతి, సౌభ్రాతృత్వాలతో అభివృద్ధి చెందాలని ప్రార్థనలు చేశారు.రంజాన్ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొని, చిన్నా పెద్దలు ఆనందంగా వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభా కాంక్షలు తెలియజేసి, సౌహార్ద వాతావరణంలో పండుగను జరుపుకోవడాన్ని అభినందించారు.

# వేములవాడను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడలోని బ్రిడ్జి నుంచి ఆలయయ వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా సుమారు 46లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ స్తంబాల పనులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 సంవత్సరాల వేములవాడ పట్టణ ప్రజల చిరకాల కోరిక రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో గతంలో రోడ్డు మధ్యలో ఉన్న పాత విద్యుత్ స్తంబాల అత్యాధునికమైన నూతన స్తంబాలను మంజూరు చేయడం జరుగుతుందని, దీని వల్ల భవిష్యత్‌లో విద్యుత్ లైన్ల నిర్వహణ సులభతరం కావడమే కాకుండా పట్టణ సుందరీకరణ పెరుగుతుందని అన్నారు. త్వరితగతిన రోడ్డు వెడల్పు పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ శేఖర్, కౌన్సెలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

# వేములవాడ వార్త



# మండలంలో రంజాన్ పండుగ వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త:





చందుర్తి మండలంలో రంజాన్ పండుగ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి, మండల కేంద్రంలో ఈద్గా వద్దకు ఉదయమే ముస్లిం సోదరులు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు, నెల రోజులపాటు ముస్లింలు కఠినమైన ఉపవాసంతో ఉండి రంజాన్ పండుగతో ఉపవాసాన్ని విడిచారు, ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి ఒకరికొకరు అలైబలై తీసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు, చందుర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, గ్రామ సర్పంచి పులి సత్యం గౌడ్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై జిల్లెల రమేష్ ఈద్గా వద్దకు చేరుకొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు, ఈ వేడుకల్లో ముస్లింలు సలీం, సమీర్, హైదర్, డాక్టర్ అజీమ్, కరీం, ఇస్మాయిల్ తో పాటు పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొన్నారు, అలాగే మిగతా గ్రామాల్లో కూడా రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. రంజాన్ పండుగ సందర్భంగా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

# దక్షిణ కాశీ మేలవాడ రాజన్నను దర్శించుకోవడం సంతోషంగా ఉంది

**- మల్టీజోన్ I ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి**

**- వేములవాడ రాజన్నను దర్శించుకున్న మల్టీజోన్ I ఐజిపి**

వేములవాడ, ప్రభాతవార్త:



దక్షిణ కాశీ మేలవాడ రాజన్నను దర్శించుకోవడం సంతోషంగా ఉందని మల్టీజోన్ 1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం అనుబంధ శ్రీ భీమేశ్వర ఆలయాన్ని మల్టీ జోన్ 1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఐజిపికి ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ఈఓ రమాదేవి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి వేములవాడకు తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆలయ పరిసర ప్రాంతాల్లో గస్తీ పెంచాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆలయ ఈఓ రమాదేవి, డీఎస్పీలు శ్రీనివాస్, నాగేంద్ర చారి, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

మంథని వార్త

# విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు తీసుకురావాలి

## -ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

మంథని రూరల్ ప్రభాతవార్త ;

విద్యుత్ బస్సులను ఆర్టీసీలకే ఇవ్వాలి ఆర్టీసీ కి డబ్బులు చెల్లించాలి అన్న అంశంపై శనివారం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు.సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మంథని డివిజన్ కి చెందిన వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం,విద్యార్థి సంఘాలు, మేధావులు , అన్ని సంఘాల వారు హాజరై, ఫ్లెక్సీ పై సంతకాలు చేసి ఈ కార్యక్రమానికి వారి యొక్క సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఇందులో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ విద్యుత్ బస్సులను ప్రైవేట్ కంపెనీలకు కాకుండా, ఆర్టీసీలే కొనుగోలు చేసే విధంగా మోటార్ వెహికల్ చట్టంలో మార్పులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చే సబ్సిడీలను ఆర్టీసీలకు ఇవ్వాలని ఆయన సూచించారు. విద్యుత్ బస్సులను ప్రైవేట్ కంపెనీలకు అప్పజెప్పడం వల్ల ఆర్టీసీల్లో పనిచేస్తున్న అనేక మంది డ్రైవర్లు, మెకానిక్ లు ఉద్యోగాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ బస్సుల యొక్క అద్దె చాలా ఎక్కువగా ఉండటం వల్ల రాబోయే



రోజుల్లో ఆ భారాలను ప్రజలపై మోపే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఆర్టీసీలోని డీజిల్ బస్సులను రెట్రో ఫీట్ ద్వారా ఎలక్ట్రికల్ వెర్షన్ లోకి మార్చుకొని సంస్థలోని డ్రైవర్లు, మెకానికులు మరియు కండక్టర్ల చేత నిర్వహించుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు. విద్యుత్ బస్సులను ఆర్టీసీలకే ఇవ్వాలని డిమాండ్ చేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, కె వి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు బావు రవి, ఎస్డబ్ల్యుఎఫ్ నాయకులు ఆంజనేయులు రవి ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలి

## పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి

రామగిరి ప్రభాతవార్త



ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలి అని పెద్దపెల్లి జిల్లా డిసిపి బి. రామ్ రెడ్డి అన్నారు. శనివారం కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ ఆహ్వానం మేరకు ఆయన ఇంట్లో రంజాన్ వేడుకల లో డీసీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి డిసిపి బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, గోదావరిఖని టూటౌన్ సీఐ నక్క ప్రసాదరావు, కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ లను పండుగ సందర్భంగా సత్కరించారు. ఈ సందర్భంగా గత నెల రోజులుగా దైవ ప్రార్థనలు, ఉపవాస దీక్షలతో పవిత్ర రంజాన్ లో ముస్లింలు ఉన్నారని అన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ మాసం అతి పవిత్రమైందని ఈ మాసంలో బీదలకు దానధర్మాలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. రంజాన్ ముగింపుతో ఆనందం చాలా మధ్య రంజాన్ పండుగ నిర్వహించుకున్న పెద్దపల్లి జిల్లా ముస్లిం సోదరులకు అందరికీ రంజాన్ శుభాకాంక్షలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మతిన్ ఖాన్,ఇజాజ్ ఖాన్,అల్ఫాన్ ఖాన్, షాబాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈద్‌ఉల్‌ఫితర్ వేడుకలు

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి, కమాన్ పూర్ మండలాలలోఈద్‌ఉల్‌ఫితర్ వేడుకలు శనివారం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. శుక్రవారం సాయంత్రం నెలపొడుపు కనిపించడంతో రంజాన్ ఉపవాసాలు విరమించుకున్నారు. రామగిరి,కమాన్ పూర్ మండల కేంద్రంల లోని ఈద్గా వద్ద కు నూతన వస్త్రాలు ధరించి, సెంటనరీకాలనీ, కల్వచర్ల, బేగంపేట, లొంగకేసారం, చందనాపూర్, కమాన్ పూర్, జూలపల్లి, గుండారం, పేర పెల్లి, గ్రామాల ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజును ఈదుగా వద్ద చేశారు. రంజాన్ విశిష్టత గురించి మత గురువులు షోయబ్ ఆలం ఫెరోజ్ ఆలం వివరించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం చిన్నా పెద్ద తాళ్లతమ్యం లేకుండా పండుగ



శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.అలాగే తమ తమ ఇండ్లలో తీపి వంట కాలు చేసి ఆప్తులకు మిత్రులకు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో, మంజూరు, ముజీఫ్, రఫీక్ అహ్మద్ ఖాన్,ఖాలీక్, వహాబ్,షౌకత్ ఖాన్, మెహరాజ్ ఖాన్, లల్లు, ఉప సర్పంచ్ రఫీ సోహెల్, ముకీద్ సెట్, ఇజాద్ ఖాన్, మథిన్ ఖాన్, జలీల్, తదితరులు పాల్గొన్నారు.

# అందరి జీవితాల్లో సుఖశాంతులు ఆనందం నిండాలి

## -కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

ముత్తారం, ప్రభాతవార్త:

అందరి జీవితాల్లో సుఖశాంతులు ఆనందం నిండాలి అని కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆకాంక్షి ంచారు. శనివారం ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ లోని ఈద్గా వద్ద రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి, వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దొడ్డ బాలాజీ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పండుగ ప్రేమకు,



త్యాగానికి ప్రతీక అని కొనియాడారు. అనంతరం మైనార్టీ నాయకులు చాంద్ పాషా, మండల మైనార్టీ అధ్యక్షుడు వాజీద్ పాషా గృహాలకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కం రాజు, మద్దెల రాజయ్య, బియ్యాని శివకుమార్, దేశిని రాజేశం, లక్కం ప్రభాకర్, కొట్టే ఉపేందర్, అనవేన తిరుపతి, చిలువేరి లక్ష్మణ్, రామ్ రాజయ్య పాల్గొన్నారు.

# గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మేనేజర్‌కు వినతి

**రామగిరి ప్రభాతవార్త:** అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ గనిమీద కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆర్ జి త్రీ బ్రాంచ్ కార్యదర్శి దొబ్బటి కొమురయ్య మరియు కమిటీ ఆధ్వర్యంలో శనివారం గని మేనేజర్ పెంచలయ్యకు వినతి పత్రం అందజేశారు. గత రెండు వారాలుగా గనిపైన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సేకరించి వాటి పరిష్కారం కొరకు సిఐటియు కార్మికుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని గని మేనేజర్ కు అందజేసి కార్మికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించి కార్మికులకు ప్రశాంత పని వాతావరణం కల్పించాలని ఈ వినతి పత్రం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, కే.వేణు గోపాల్, ఎం.సదానందం, పిట్ సెక్రటరీ దేవర రవికుమార్, ప్రవీణ్, వెం కటేశ్, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులకు చీరల పంపిణి

## -6వ వార్డు కౌన్సిలర్ శ్రీలత క్రాంతి ఔదార్యం

మంథని ప్రభాతవార్త:



తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకొని మంథని పట్టణంలోని 6వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పోతరవేన శ్రీలత క్రాంతి శనివారం మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కౌన్సిలర్ శ్రీలత క్రాంతి మాట్లాడుతూ ప్రతి ఉగాది పండగ సందర్భంగా ఏదో ఒక సేవ కార్యక్రమం చేపడుతామని దానిలో భాగంగా ఈ సంవత్సరం బోయిన్ పేట్ అభివృద్ధి కి తమ వంతుగా సహకరిస్తున్న మంథని మున్సిపల్ పారిశుద్ద కార్మికులను గౌరవించుకొని వారికి చీరల పంపిణి చేయడం చాలా ఆనందంగా ఉంది అని తెలిపారు. కాగా పారిశుద్ధ కార్మికులను గుర్తించి తమకు ఉగాది పండుగ సందర్భంగా చీరలను పంపిణీ చేసిన ఆరవ వార్డు కౌన్సిలర్ శ్రీలత క్రాంతి లను పారిశుద్ధ సిబ్బంది అభినందించారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేసే నాయకులకు గుర్తింపు

## -ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ

ముత్తారం, ప్రభాతవార్త:



పార్టీ బలోపేతానికి కృషి చేసే నాయకులకు గుర్తింపు దక్కిందని ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా మళ్లీ నియమింపబడిన చొప్పరి సదానందం, జిల్లా సెక్రటరీగా అంబటి చంద్రమోళి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా తాళ్లపల్లి కుమార్‌లు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారని ఆకాంక్షించారు. నాయకత్వ పటిమను గుర్తించి అవకాశం కల్పించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు, రామగుండం ఎమ్మెల్యే, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ కు కృతజ్ఞతలు తెలిపారు. పదవులు పొందిన నాయకులు పార్టీని మరింత ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్లాలని దొడ్డ బాలాజీ కోరారు.

# ఉద్యోగుల హెల్త్ స్కీం అమలు ప్రకటనను స్వాగతిస్తున్నాం

## పిఆర్టియు పునః నిర్మాణ రాష్ట్ర కన్వీనర్ కర్రు సురేష్



**మంథని ప్రభాతవార్త:**గత పది సంవత్సరాల నుండి అమలుకానీ నగదు రహిత ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తున్న ప్రభుత్వా నికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ పథకాన్ని అందరికీ ఆమోదయోగ్యంగా అమలు పర్చాలని పిఆర్టియు రాష్ట్ర పునర్నిర్మాణ కమిటీ కన్వీనర్ కర్రు సురేష్ కోరారు. ఉద్యోగ,ఉపాధ్యాయల నుండి ఆరోగ్య పథకం గురించి ప్రతి నెల వారి వేతనం నుండి మినహాయింపును రూ.500కు పరిమితం చేయాలని, అత్యవసర సమయాల్లో అందుబాటులో ఉన్న భారత దేశంలోని ఏ ఆసుపత్రి లోనైనా హెల్త్ కార్డ్ వినియోగించుకొని నగదు రహిత వైద్యం పొందేలా ఉండాలని సూచించారు. ఈహెచ్ఎస్ పథకానికి రాజీవ్ ఆరోగ్య ట్రస్ట్ ద్వారా నిర్వహణ కాకుండా ఉద్యోగ,ఉపాధ్యాయులు, అధికారులు ,వైద్య నిపుణులు తో కూడిన సభ్యులున్న ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేయా లని కోరారు .హాస్పిటల్ లకు చెల్లింపులు ప్రస్తుత రాజీవ్ ఆరోగ్య శ్రీ స్లాబ్ రేట్లు సబబు కాదు అని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులకు మంత్రి అడ్లూరి పరామర్శ

గొల్లపల్లి-ప్రభాతవార్త:



గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురిగినేని రాజేశ్వరరావు తల్లి చిన్నమ్మ, ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, వారికి ధైర్యం చెప్పారు. చిన్నమ్మ, మల్లారెడ్డి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వెంట మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, నాయకులు కాసారపు అరవింద్ గౌడ్, ముల్కల శ్రీనివాస్, చిర్ర గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువతి మృతి

ధర్మపురి, ప్రభాతవార్త.



భర్త చేతిలో హత్యాయత్నానికి గురైన యువతి బడుగు రమ్య (22) చికిత్స పొందుతూ శనివారం వరంగల్ లోని ఆస్పత్రిలో మృతి చెందింది. ధర్మపురి ఎస్సై మహేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురి పట్టణానికి చెందిన బడుగు నవీన్ అనే యువకుడు నాలుగేళ్ల క్రితం రమ్య అనే యువతని ప్రేమ వివాహం చేసుకున్నాడు. వివాహం జరిగిన కొద్ది నెలల్లోనే వారి మధ్య మనస్పర్థలు వచ్చాయి. ఇటీవల నవీన్ రమ్యపై అనుమానం పెంచుకొని గొడవ పడుతున్నాడు. దాంతో రమ్య ధర్మపురిలోని హరిజనవాడలో ఉంటున్న అతనితో కలిసి ఉంటుంది. నవీన్ రమ్యపై కోపం పెంచుకొని ఈనెల 16న తన భార్య వద్దకు వెళ్లి ఆమె పై కిరోసిన్ పోసి నిప్పంటించాడు. వెంటనే ఆమె బంధువులు ఆస్పత్రికి తరలించగా, వరంగల్ లోని ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. నవీన్ పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## కాంగ్రెస్ నేత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండలం వెల్గొండ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండపల్లి సంతోష్ రావు తల్లి సరస్వతి ఇటీవల మరణించగా, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి సరస్వతి చిత్రపటానికి పూలమాల వేసి మంత్రి నివాళులు అర్పించారు.

## గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి నిధులు

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:

కొలనూరు గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు బిజెపి సీనియర్ నాయకుడు తోడి దేవేందర్రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రూ.20 లక్షలు నిధులు మంజూరు చేశారన్నారు. గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిన బండి సంజయ్, శిథిలావస్థకు చేరిన పంచాయతీ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరగా, వెంటనే స్పందించి నూతన భవనానికి నిధులు మంజూరు చేశారన్నారు. నిధులు మంజూరు చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ కి బూత్ అధ్యక్షులు వీరబోయిన తిరుపతి యాదవ్, బిజెపి మండల సెక్రెటరీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సోల నాగరాజు, యాట శ్రీశైలం, మామిండ్ల దేవయ్య, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## వీర శైవ సమాజంతో మంచి అనుబంధం

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





వీర శైవ సంఘం అభివృద్ధి కి తన వంతుగా కృషి చేస్తా నని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పేర్కొన్నారు జగిత్యాల పట్టణ గౌతమ్ ఈషా స్కూల్ లో శనివారం వీర శైవ సమాజం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ .అనంతరం ఎమ్మెల్యే ,చైర్మెన్, కౌన్సిలర్ లను శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కంది కైలాసం ప్రధాన కార్యదర్శి నాగేంద్రం ఉప అధ్యక్షులు సురం వీరన్న,కౌన్సిలర్ లు,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మత సమరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

-మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త



మత సమరస్యానికి సమరం యానికి ప్రతీగా రంజాన్ పర్వ దినం అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుపవిత్ర రంజాన్ పండుగను పురస్కరిం చుకుని జగిత్యాల పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థ నల్లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులను ఆలింగనం చేసు కుని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ క్రమశిక్షణకు, సోదరభావానికి ,దానగుణానికి నిదర్శనమని పేర్కొన్నారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు అల్లాహ్ కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షి ంచారు. జగిత్యాల ప్రాంతం మత సామరస్యానికి ప్రతీక అని, అందరూ కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం సంతోషదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మైనార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## రుద్రంగి లో ఘనంగా రంజాన్ వేడుకలు

**రుద్రంగి ప్రభాత వార్త :**రుద్రంగి మండలకేంద్రంలోని ఈద్గా వద్ద రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ సంఘం మండల అధ్యక్షుడు మహ్మద్ సదుల్లా మాట్లాడుతూ.పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు అందరం ఉపవాసా దీక్షలు చేస్తూ అల్లా ఆశీస్సులు పొందుతామని అన్నారు. నమాజ్ చేసిన అనంతరం ఒకరికి ఒకరు ఈద్ ముబారక్ చెప్పుకుంటూ అలయ్ బలయ్ తీసుకొని రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నట్లు తెలిపారు. ఎంతో పవిత్ర మాసంగా పిలుచుకునే రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ఎస్ఐ మోతీరామ్, ఏఎస్ఐ గంగరాజు, సర్పంచ్ గండి నారాయణ, మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి, ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, మాజీ ఎంపిటిసి గడ్డం శ్రీనివాస్, దయ్యాల శ్రీనివాస్, ఈద్గా వద్దకు చేరుకొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



# ధర్మపురి వార్త



## బిసి, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మండల కమిటీ నియామకం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



బిసి, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు మానాల కిషన్ ఆధ్వర్యంలో శనివారం గొల్లపల్లి మండల,పట్టణ కమిటీని ఏకగ్రీవంగా నియమించారు. మండల అధ్యక్షుడిగా తాడూరి శ్రీనివాస చారి, ఉపాధ్యక్షుడిగా ఎనగందుల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా బాలే అశోక్‌ను ఎంపిక చేశారు. అలాగే పట్టణ అధ్యక్షుడిగా శాతాల్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా ఎనగందుల అశోక్, ప్రధాన కార్యదర్శిగా గంగాధర మధుసూదన్‌ను ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా మానాల కిషన్ మాట్లాడుతూ బిసి, ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కులు, ఆత్మగౌరవం మరియు రాజ్యాధికార సాధన కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ దువ్వాక శివ మహరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల శ్రీనివాస్, నాయకులు కచ్చు కొమురయ్య, చౌటపెల్లి తిరుపతి, నర్సాపురం రవీందర్, కట్ట మహేష్, సిరికొండ తిరుపతి, పొనగంటి రాజారత్నం, మేకల ప్రేమ్, శ్రీకోటి భూమయ్య, జెరిపోతుల రాకేష్, పోలకల రాజగణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్వాకోడూరులో ఎడ్ల బండ్ల పోటీలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



చిల్వాకోడూరులోని శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎడ్ల బండ్ల పోటీలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ దాసరి తిరుపతి గౌడ్ కొబ్బరికాయ కొట్టి జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలను తిలకించేందుకు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. హోరాహోరీగా సాగిన పోటీల్లో తాళ్లగట్టు అంజన్న మొదటి బహుమతి సాధించగా, రూ.21 వేల నగదు బహుమతిని సర్పంచ్ దాసరి తిరుపతి గౌడ్ అందజేశారు. మాదాసు వెంకట శివ రెండవ బహుమతి గెలుచుకుని రూ.10 వేల నగదు బహుమతిని ఉప సర్పంచ్ దీటి మహేష్ చేతుల మీదుగా స్వీకరించారు. మూడవ బహుమతి గుండు మల్లన్న గెలుపొందగా బీర్పూరుపల్లి కి చెందిన రెవెల్ల అల్లుడు రాజయ్య రూ.5 వేల నగదు బహుమతిని అందించారు. విజేతలకు సర్పంచ్ దాసరి తిరుపతి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు సింగారపు కొమరయ్య, ఉపసర్పంచ్ దీటి మహేష్, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మొండయ్యకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

**ఓదెల,ప్రభాతవార్త:**ఓదెల మండల కేంద్రానికి చెందిన గడిగొప్పుల మొండయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి వారి సగృహం కు వెళ్లి మొండయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి వెంట సర్పంచ్ డాక్టర్ కనికిరెడ్డి సతీష్, పోలోజు రమేష్, బుద్దె కుమార్, బోడ కుంటి నరేష్, తదితరులు ఉన్నారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చిన దాసరి మనోహర్ రెడ్డి తన వంతుగా కొంత ఆర్థిక సహాయం అందజేశారు.

# జీవన్‌రెడ్డికి బుజ్జగింపులు

- మంత్రులు శ్రీధర్ బాబు, లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రాక
- గంటసేపు ఇంట్లో చర్చలు
- పార్టీలో తగిన ప్రాధాన్యత లేదు
- పార్టీలో కార్యకర్తలకు ఎలాంటి గౌరవం లేదు
- అందుకే పార్టీ వీడియో ఎందుకు సిద్ధమవుతున్న





**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై తీవ్ర అసంతృప్తితో ఉండి రాజీనామా చేయడానికి సిద్ధము అవుతుండగా శనివారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిలు మాజీ మంత్రి జీవన్ రెడ్డి నివాసానికి బుజ్జగించారు.కాగా గత 42 సంవత్సరాలుగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా మంత్రిగా ఎమ్మెల్సీగా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధి తో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశాడు. కాంగ్రెస్ పార్టీలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి నిబద్ధతగల వ్యక్తిగా ఉండడంతో పాటు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తో కలిసి పనిచేయడం జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి కి ఎంతగానో తోడ్పడడంతోపాటు కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటూ గత ప్రభుత్వంపై, ధర్నాలు రాస్తారోకాలు చేయడంతో పాటు, పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు ఐ జైలు జీవితం కూడా అనుభవించినాడు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనదైన ముద్ర వేశాడు. అంతేకాకుండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీలో కలవమని మంత్రి పదవి ఇస్తానని పలుమార్లు ప్రాధేయపడ్డప్పటికీ కాంగ్రెస్ పార్టీ నియమా నీ బంధనలకు కట్టుబడి పార్టీకి నమ్మకద్రోహం చేయవద్దని కాంగ్రెస్ పార్టీలో ఉండి గత ప్రభుత్వంపై పోరాటం చేసినాడు.అలాగే 2023 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ మంత్రి జీవన్ రెడ్డి పోటీ చేయగా బిఆర్ఎస్ పార్టీ నుండి సంజయ్ కుమార్ పోటీ చేసి జీవన్ రెడ్డి పై సంజయ్ కుమార్ గెలుపొందారు. కొన్ని నెలల అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరదామని నిశ్చయించుకోగా దీనికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానానికి సంజయ్ కుమార్ ను పార్టీలో చేర్చుకోవద్దని తెలిపినాడు. కొద్దిరోజులు అనంతం కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను మంత్రి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సంజయ్ కుమార్ కు కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించినాడు. అప్పటినుండి మాజీ మంత్రి జీవన్ రెడ్డి నన్ను పూర్తిస్థాయిలో సంప్రదించకుండానే కాంగ్రెస్ అది స్థానం సంజయ్ కుమార్ ను పార్టీలో చేర్చుకోవడం ఏమిటని తీవ్ర అసంతృప్తితో ఉన్నాడు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి నామినేట్ పదవుల కై కాంగ్రెస్ కార్యకర్తల పేరు పెట్టి పంపించగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన మనుషులకు నామినేట్ పదవులు ఇవ్వాలని పేర్లు రాసి కాంగ్రెస్ అధిష్టానానికి పంపించాడు. దీంతో కాంగ్రెస్ సాధిస్తాను రెండు వర్గాలకు చెందిన వ్యక్తులకు నామినేటెడ్ పదవులు ఇవ్వక పోగా పెండింగ్లోనే ఉంచారు. దీంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పని చేసి జెండాలు మోసిన కార్యకర్తలకు పదలు రావడం లేదని తీవ్ర అసహనానికి గురికావడం అధిష్టానానికి తన అభిప్రాయాలు తెలుపడం సీఎం రేవంత్ రెడ్డికి ఉత్తరాలు రాయడం పలుమార్లు మంత్రులతోనే చర్చించినప్పటికీ అధిష్టానం నిర్ణయం తీసుకోవడంలో అలసత్వం ప్రదర్శించింది. దీంతో జీవన్ రెడ్డి సంజయ్ ఇద్దరి మధ్యన పచ్చ గడ్డి వేస్తే బగ్గు మని స్థాయికి వెళ్ళింది.మున్సిపల్ ఎన్నికలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి 50 కౌన్సిలర్ టికెట్లు తనకే కావాలని కోరడం అలాగే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నాకు కౌన్సిలర్ టికెట్లు కావాలని కోరడం అధిష్టానం సే రీ సాగమే టికెట్లు ఇస్తామని తెలుపడం దీనికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి మొత్తం టికెట్లు నాకే కావాలని తెలపడం అధిష్టానం దీనికి అంగీకరించక పోవడం తో పాటు జీవన్ రెడ్డి చెప్పిన ఏ విషయాన్నైనా అధిష్టానం సీరియస్గా తీసుకోకపోవడం తో తీవ్ర అసహనాన్ని గురై కౌన్సిలర్ టికెట్లు వద్దని మీకు ఇష్టం వచ్చినవారికి ఇచ్చు కొండి అని తీవ్ర అసహనానికి గురైనాడు. గతంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ ల మీద పోటీ చేసి ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లు ఇండిపెండెంట్గా పోటీ చేయగా వారికి మద్దతుగా ప్రచారం చేసి 12 మందిని గెలిపించుకున్నారు. ఐదుగురు జీవన్ రెడ్డి వర్గానికి చెందినవారు కాంగ్రెస్ పార్టీ టికెట్ మీద గెలిచినారు. మొత్తం 17 మంది కౌన్సిలర్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి గెలిపించుకోగా చైర్మన్ పదవి నేను చెప్పిన వారికి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానానికి సూచించారు . అంతేకాకుండా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గం కౌన్సిలర్లు క్యాంపుకు వెళ్ళగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గం కౌన్సిలర్లు బస్సులో హైదరాబాదు కాంగ్రెస్ అధిష్టానం వద్దకు వెళ్లారు. కాంగ్రెస్ అధిష్టానం వద్ద మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపిన వ్యక్తికి మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వాలని తెలుపగా కాంగ్రెస్ అధిష్టానం మాత్రం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి చెందిన సమీండ్ల వానికి చైర్మన్ పదవి ఇచ్చింది .దీంతో తీవ్ర అసహనానికి అసంతృప్తికి గురైన మాజీ మంత్రి జీవన్ రెడ్డి తన అభిప్రాయానికి కాంగ్రెస్ అధిష్టానం విలువ ఇవ్వడం లేదని తీవ్రంగా అధిష్టానం పై నిరసన వ్యక్తం చేశాడు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో 40 సంవత్సరాలు పని చేసిన నేడు తన అభిప్రాయాలకు విలువ ఇవ్వడం లేదని కాంగ్రెస్ పార్టీలో ఉండాలా వద్దా నాకే తెలియడం లేదని గతంలోనే విలేకరుల సమావేశంలో తెలిపినాడు అప్పటినుండి ఇప్పటివరకు అధిష్టానం జీవన్ రెడ్డిని గెలిపించుకోవడం గాని మాట్లాడడం గాని బుజ్జగించడం కానీ జరగలేదు . కొన్ని రోజులు వేచి చూసిన అనంతరం జీవన్ రెడ్డి తన ను కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడంలేదని తన సన్నిహితుల వద్ద తెలపడంతో పాటు పార్టీకి రాజీనామా చేస్తానని తెలిపినాడు. గత వారం రోజుల నుండి పార్టీకి రాజీనామా చేయవద్దని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్ చేసి తెలపడంతో పాటు, ఎ ఐ సిసి కార్యవర్గం సభ్యులు కత్తి వెంకటస్వామి జీవన్ రెడ్డి ఇంటికి వచ్చి పార్టీ మారద్దని తెలపడం జరిగింది.. ఇటీవల మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు జీవన్ రెడ్డిని పార్టీ వదులుకోవద్దని, తనతో అధిష్టానం చర్చిస్తుందని తన అభిప్రాయాన్ని తెలిపాడు. అంతేకాకుండా నేడు మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బుజ్జగించేందుకు మంత్రులు శ్రీధర్ బాబు లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇంటికి రావడం గుంట తరబడి పార్టీ మారవద్దని జీవన్ రెడ్డికి తెలపడం తో ఇప్పటికే చాలా ఆలస్యం అయిందని పార్టీ తనకు గుర్తింపు ఇవ్వడం లేదని జీవన్ రెడ్డి మంత్రులతో అన్నట్లు తెలిసింది.ముఖ్యంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి పట్ల కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అనుసరిస్తున్న వైఖరిని జీవన్ రెడ్డి కార్యకర్తలు, అభిమానులు, సైతం జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రతి విషయంలో అవమానం జరుగుతుందని ఇంకా ఎన్ని రోజులు అవమానాలు భరించాలని జీవన్ రెడ్డి మంత్రులతో తన ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది.పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తనను నమ్ముకున్న అభిమానులకు, కార్యకర్తలకు ఏమి చేయలేక నిస్సాయ స్థితిలో ఉన్నానని మాజీ మంత్రి జీవన్ రెడ్డి మంత్రులకు తెలిపినట్లు తెలిసింది. ఈ సంద ర్భంగా మంత్రి దుదెల శ్రీధర్ బాబు మాట్లాడుతూ మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఎన లేని సేవలు చేశారని తను ఇప్పటికీ ఎలాంటి పదవులు అడగడం లేదని కష్టపడ్డ కార్యకర్తలకు తనకు గుర్తింపు ఇవ్వాలని మాత్రమే అడుగుతున్నాడని తన నిర్ణయాన్ని అధిష్టానం ముందు ఉంచుతామని, తను అప్పటినుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ కోసం ప్రజల కోసం కార్యకర్తల కోసం మాత్రమే పనిచేశాడని తప్ప తన సొంత ప్రయోజనాల కోసం ఎప్పుడు ఆలోచించలేదని పేర్కొన్నారు. తను చెప్పిన విషయాలు కాంగ్రెస్ అధిష్టానానికి తెలుపుతానని పేర్కొన్నారు. మంత్రులు శ్రీధర్ బాబు లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సుడా చైర్మన్ నరేందర్ రెడ్డిలు మాజీ మంత్రి జీవన్ రెడ్డితో గంటసేపు పలు విషయాలపై చర్చించడం తన ప డ్డా అవమానాలు ఇబ్బందులు కార్యకర్తల పరిస్థితులు తెలపడం తో పాటు తను నిర్ణయాన్ని తెలపడం తో కాంగ్రెస్ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

# జనసంద్రమైన పెద్దపల్లి

- ప్రభుత్వ విప్ విజయ రమణారావుకు బ్రహ్మరథం
- అడుగడుగునా జన నీరాజనాలు..
- గజమాలలతో ఘన సన్మానం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి తన నియోజకవర్గానికి విచ్చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు పార్టీ శ్రేణులు, అభిమానులు అపూర్వ స్వాగతం పలికారు. సుల్తానాబాద్ నుండి పెద్దపల్లి వరకు దారిపొడవునా జననీరాజనాల మధ్య ఈ పర్యటన ఒక పండుగలా సాగింది.దుబ్బపల్లి వద్ద అదిరిపోయే ఆరంభం: హోరెత్తిన బైక్ ర్యాలీప్రభుత్వ విప్ విజయ రమణారావు రాకతో సుల్తానాబాద్ మండలం దుబ్బపల్లి వద్ద కోలాహలం నెలకొంది. వందలాది బైక్‌లతో తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా పేలుస్తూ, కాంగ్రెస్ జెండాలను ఊపుతూ నినాదాలతో ఆ ప్రాంతాన్ని హోరెత్తించారు. అక్కడి నుండి ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ భూపతిపూర్, గర్రెపల్లి, కాట్నపల్లి, శాస్త్రి నగర్ మీదుగా పెద్దపల్లి వరకు అత్యంత ఉత్సాహంగా కొనసాగింది.క్రేన్ సహాయంతో నిలువెత్తు గజమాల... రాచమర్యాదలతో సత్కారంర్యాలీ మార్గమధ్యలో అభిమానుల ఉత్సాహం అంబరాన్నంటింది. మాజీ ఎంపీటీసీ వల్లె సురేష్ ఆధ్వర్యంలో క్రేన్ సహాయంతో విజయ రమణారావుకు నిలువెత్తు గజమాలను వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పార్టీ నాయకులు ఆయనకు మహారాజా టోపీలు ధరింపజేసి, తల్వార్లు బహుకరించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ముఖ్యంగా సుల్తానాబాద్‌లోని తెలంగాణ చౌరస్తా వద్ద పార్టీ శ్రేణులు పూలవర్షం కురిపించగా, విప్ విజయ రమణారావు కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వినుపాల ప్రకాష్ రావు, సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలతతో పాటు నియోజకవర్గంలోని సర్పంచులు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు. తమ అభిమాన నాయకుడికి దక్కిన పదవి పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమైంది.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పీ చైర్మన్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి ఈద్గా కిల్ల జగిత్యాల జామా మసీద్ వద్ద ముస్లిం సోదరులకు జిల్లా తొలి జెడ్పీ చైర్‌పర్సన్‌దావ వసంత సురేష్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.బి ఆర్ఎస్ నాయకులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు,క్రమశిక్షణ,ప్రార్థనలతో గడిపిన ముస్లిం సోదర సోదరీమణులందరూ 'ఈద్‌ఉల్‌ఫితర్' పండుగను ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్ హరీష్, పలువురు, బి ఆర్ఎస్ నాయకులు, మైనార్టీ సోదరులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# శ్రీరామనవమికి ఘన ఏర్పాట్లు చేస్తున్నాం

**- వేములవాడ రాజన్న ఆలయ ఈఓ ఎల్.రమాదేవి**

**వేములవాడ, ప్రభాతవార్త:**

శ్రీరామనవమి వేడుకలకు వేములవాడ రాజన్న ఆలయంలో ఘన ఏర్పాట్లు చేస్తున్నామని ఈఓ ఎల్.రమాదేవి తెలిపారు. వేడుకల ఏర్పాట్లపై భీమేశ్వర సదన్ మీటింగ్ హాల్‌లో జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులతో ఈఓ శనివారం సమీక్ష నిర్వహించారు. శ్రీ పరాభవ నామ సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి ఈ నెల 19 గురువారం నుంచి చైత్ర శుద్ధ నవమి ఈ నెల 27 శుక్రవారం వరకు వసంత నవరాత్రోత్సవాలు ఏకాంతంగా నిర్వహించబడుతున్నాయని, చైత్ర శుద్ధ నవమి రోజైన ఈ నెల 27 శుక్రవారం నాడు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం ఆలయ పార్కింగ్ స్థలం వద్ద ఏర్పాటు చేసిన శివార్చన వేదికపై అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు సాయంత్రం 5గంటలకు రథోత్సవం నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేకంగా క్యూలైన్లు, చలివేంద్రాలు, పందిళ్లు, తాగునీరు, మజ్జిగ పంపిణీ, అన్నప్రసాదం పంపిణీ, భారీ ప్రవేశాల ద్వారా విద్యుత్ దీపాల అలంకరణ, కూలర్లు, కళ్యాణ వేదికను రంగు రంగుల పూలతో అలంకరణ చేస్తామని, హెల్త్ క్యాంపులు, ఫైరింజన్ సదుపాయం, ప్రత్యేక బస్సులు, సేవా సమితుల సహకారం, పారిశుభ్రత ఏర్పాట్లు, భద్రత కోసం పోలీసు బందోబస్తు వంటి ఏర్పాట్లు చేపట్టనున్నట్లు తెలిపారు. శ్రీరామ నవమి మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుగ్రహంతోపాటు శ్రీ సీతారాముల దివ్య ఆశీస్సులు పొందాలని కోరారు.